# వరంగల్ వార్త

వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు

మంగళవారం 29, ఆగష్టు , 2023 16 పేజీలు


## పెరిగిన సంపదను పేదలకు పంచాలన్నదే కేసీఆర్ లక్ష్యం



16లో.. మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు,సత్యవతి రాథోడ్



# కాంగ్రెస్‌కు డిక్లరేషన్ కలిసొచ్చేనా?

2 లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టాలని కాంగ్రెస్ సవాలుగా తీసుకుంది. తెలంగాణ ఇచ్చి ప్రజల ఆకాంక్ష నెరవేర్చాం. కానీ అధికారంలోకి రావాలని చేసిన ప్రయత్నాలు రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో ఫలించలేదు. ఈసారి మాత్రం కాంగ్రెస్ సర్వశక్తులు ఒడ్డుతుంది. ఎత్తుకు పై ఎత్తులు వేస్తూ ఎన్నికల కదన రంగంలోకి దూకుతుంది. అధికారం చేపట్టాలని ఉవ్విళ్లూరుతుంది. ఈ క్రమంలో టిఆర్ఎస్‌తో తెగదెంపులు చేసుకున్న కామ్రేడ్స్‌ను దగ్గరకు తీసుకుంటుంది.

విస్తృత ప్రచారానికి కాంగ్రెస్ సమాయాత్తం

అధికారం చేజిక్కించుకునే దిశగా అడుగులు

కామ్రేడ్‌లతో పొత్తుకు కొనసాగుతున్న చర్చలు



2 లో..

## హైవే రోడ్డు పనుల్లో కదలిక

**ఎట్టకేలకు మొదలైన హైవే వెడల్పు పనులు**

**రూ.30కోట్లతో రోడ్డు, సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు**

**మేడారం, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతమైన హైవే రోడ్డుపై లక్షలాది మంది ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది. అలాంటి హైవే రోడ్డు ప్రగతి పనులు చేపట్టారు. తాడ్వాయిలోని కాటాపురం క్రాస్ నుండి ఏటూరునాగారం వైపుకు వెళ్ళే రోడ్డుకు హరిత హోటల్ వరకు ఈ రోడ్డు పనులు చేస్తున్నారు. అయితే రోడ్డు వెడల్పు పనులు మొదటి దశగా ఏటూరునాగారం వెళ్ళే వైపు ఎడమ వైపున రోడ్డు చదును పనులు మిషన్‌లతో చేస్తున్నారు. ఈ రోడ్డు పనుల తరువాత పూర్తి కాగానే కుడివైపున చేపిస్తామని హైవే అధికారులు తెలిపారు.



## ప్రణాళికాబద్ధంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



16లో..

## సిటిజన్ చార్టర్ పక్కాగా అమలు చేయాలి



9లో..

గ్రివెన్స్ ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం తగదు

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

## నిలువెల్లా నిర్లక్ష్యం ...

కేజీబీవీ నిర్మాణాల్లో అలసత్వం ..

కాంట్రాక్టర్‌ల ఇష్టారాజ్యం ..

అధికారుల నిర్లక్ష్యం

బాలికల అవస్థలపై ప్రజాప్రతినిధుల మౌనం



16లో..

# కాంగ్రెస్‌కు డిక్లరేషన్ కలిసొచ్చేనా?

(మొదటి పేజీ తరువాయి..)

వామపక్ష నాయకులతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్చలు జరుపుతుంది. రెండు పార్టీల మధ్య పొత్తు కుదరాలంటే వామపక్షాలు అడిగే నాలుగైదు సీట్లు ఇవ్వక తప్పదు. సీట్ల విషయ ంలో స్పష్టత వచ్చిన మీదటే పొత్తు ఖరారు అవుతుందని వామపక్ష నాయకులు చెబుతున్నారు. ఏమి జరగనుందో రెండు మూడు రోజుల్లో తేలనుంది. కమ్యూనిస్టులు మాత్రం అధికార పార్టీ పట్ల తీవ్ర ఆగ్రహంతో ఉనా న్నరు. బిఆర్ఎస్‌ను ఎన్నికల్లో ఓడించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఇందులో పేర్కొన్న అంశాలు ఆశాజనకంగా ఉన్నప్పటికీ అప్పులకుప్పగా మారిన తెలంగాణ రాష్ట్రంలో అమలు ఎంత మేరకు జరుగుతుందనే అభిప్రాయం పలువురి నుండి వ్యక్తమవుతుంది. వేల కోట్ల రూపాయల భారం పడుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ డిక్లరేషన్ అమలవుతుందా, జరగబోయే ఎన్నికల్లో ఈ డిక్లరేషన్ కాంగ్రెస్‌కు కలిసొస్తుందా అనేది వేచి చూడాలి. కర్నాటకలో జరిగిన ఎన్నికల్లో ఇదే తరహాలో డిక్లరేషన్ ప్రకటించి కాంగ్రెస్ అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే. తెలంగాణలో కూడా కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అందరూ ఆహ్వానిస్తున్నప్పటికీ అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రంలో పూర్తి స్థాయి అమలు జరుగుతుందా అనేది పలువురు మేధావులు, విద్యావంతులు ఆలోచిస్తున్నారు. ఐదు సంవత్సరాల కాలపరిమితికి ముందుగానే 12 అంశాలకు సరిపడా బడ్జెట్‌ను కేటాయిస్తామని డిక్లరేషన్‌లో పేర్కొనగా కాంగ్రెస్ అమలు చేయవచ్చనే అభిప్రాయం మరికొందరిలో ఏర్పడుతుంది. ఎస్సీలకు 18 శాతం, ఎస్టీలకు 12 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. అంబేద్కర్ అభయహస్తం కింద ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు రూ. 12 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించనున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటి స్థలం లేని దళిత, గిరిజనులకు ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణానికి రూ. 6 లక్షలు ఆర్థిక సహాయం చేయనున్నారు. ఎస్టీలకు పోడు భూములపై పూర్తి హక్కు అటవీ హక్కుల చట్టం పటిష్టంగా అమలు చేయనున్నారు. సమ్మక్క సారక్క గిరిజన గ్రామీణాభివృద్ధి పథకం కింద గూడెం, తండా, గ్రామపంచాయితీలకు రూ. 25 లక్షలు అభివృద్ధి నిధులు కేటాయించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు విద్యాజ్యోతి పథకం కింద 10వ తరగతి పూర్తి చేసిన వారికి రూ. 10 వేల నగదు, ఇంటర్ పూర్తి చేసిన వారికి రూ. 15 వేల నగదు, డిగ్రీ పూర్తి చేసిన వారికి రూ. 25 వేలు, పిజి పూర్తి చేసిన వారికి లక్ష రూపాయలు, ఎంఫిల్, పిహెచ్‌డి పూర్తి చేసిన వారికి రూ. 5 లక్షలు నగదు బహుమతులు ఇవ్వనున్నట్లు కాంగ్రెస్ డిక్లరేషన్‌లో పేర్కొంది. అన్ని మండలాల్లో ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ స్కూళ్ల ఏర్పాటు, ఫీజు రీఎంబర్స్‌మెంట్ కింద అందరికీ విద్య, గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యంతో పాటు విదేశీ యూనివర్సిటీల్లో ప్రవేశం పొందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించనున్నట్లు డిక్లరేషన్‌లో పేర్కొన్నారు. వీటితో పాటు మరికొన్ని అంశాలను డిక్లరేషన్‌లో పేర్కొని ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కాంగ్రెస్ పక్కా వ్యూహంతో ఎన్నికల్లో ముందుకు సాగాలని నిర్ణయించింది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చి అమలు చేయని హామీలను ఈ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ప్రతి నెలా 1వ తేదీన ఉద్యోగుల వేతనాలు చెల ్లించడం లేదని, వృద్దాప్య, వితంతువు, వికలాంగుల పెన్షన్లు సైతం చెల్లించడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందనే విషయాలను ఎన్నికల్లో విస్తృతంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రచారం చేయాలన్నారు. 2018లో జరిగిన గ్రామపంచాయితీ ఎన్నికల్లో ఏకగ్రీవమైన గ్రామపంచాయితీలకు నజరానా కింద రూ. 10 లక్షలు అభివృద్ధి పనుల నిమిత్త ం మంజూరు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం నేటికీ అమలు చేయలేదు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని మొండి చేయి చూపారన్నారు. దళిత బంధు పంపిణీలో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. ఈ వానాకాలంలో రైతుబంధు పథకం కింద పైకం నేటికీ రైతులందరి ఖాతాల్లో జమ కాలేదని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మరికొన్ని హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఒక వైపు ఎన్నికల్లో ప్రచారం చేపట్టి మరో వైపు కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను పెద్ద ఎత్తున ప్రచారం చేసి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కాంగ్రెస్ ప్రజల ముందుకు వెళ్ళేందుకు సమాయాత్తమవుతుంది. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌తో పాటు ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ చేపట్టే ప్రచారం ఏ మేరకు కాంగ్రెస్ పార్టీకి అనుకూలిస్తుందో వేచి చూడాల్సిందేనని రాజకీయ పరిశీలకులు, విశ్లేషకులు భావిస్తున్నారు.

# బాధ్యతలు చేపట్టిన నూతన సైబర్ క్రైమ్ పోలీస్ అధికారులు



వరంగల్ క్రైం ఆగస్టు 28 ప్రభాతవార్త

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నూతనంగా సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన సైబర్ క్రైమ్ ఏసిపిగా విజయ్‌కుమార్, ఇన్స్‌స్పెక్టర్ అక్కీనాయరణ సోమవారం రోజు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఇరువురు అధికారులు వరంగల్ పోలీస్ కమిషనర్ పి.వి.రంగనాథ్ ను మర్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కలను అందజేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో సైబర్ నేరాలు పోలీసులకు సవాళ్ళుగా మారాతున్నాయని. సైబర్ నేరాలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేసే దిశగా సైబర్ క్రైమ్ విభాగం పనిచేయాలని పోలీస్ అధికారులు సూచించారు.

# సిటిజన్ చార్టర్ పక్కాగా అమలు చేయాలి

గ్రీవెన్స్ ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం తగదు

బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా

ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరణ

విభాగాల అధికారులతో ఫిర్యాదుల పెండింగ్‌పై సమీక్షా



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

గ్రీవెన్స్‌లో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులు పరిష్కరించడంలో అలసత్వం వహించకూడదని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్‌హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని సమస్యల పరిష్కారార్థం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఆయా వినతులు నిర్దేశిత గడువు లోగా పరిష్కరించి జవాబుదారిగా నిలువాలని అధికారులను సూచించారు. స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ 7, వాటర్ 1, ఎలక్ట్రికల్ 2, హెల్త్ అండ్ సానిటేషన్ 9, ప్రాపర్టీ ట్యాక్స్(రెవిన్యూ)8, టౌన్ ప్లానింగ్ 38, ఉద్యానవన విభాగం 1, మొత్తం 66 అనంతరం కమీషనర్ అన్ని విభాగాల అధికారులతో ఫిర్యాదుల పెండింగ్ పారిశుద్ధ్యం నిర్వాహణ మంచినీటి సరఫరా, అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. ప్రజావాణి ఫిర్యాదుల పెండింగ్ పక్షం రోజుల లోగా పరిష్కరించబడాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని ఆయన ఈ సందర్భంగా అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసూర్ రషీద్, సీఎంహెచ్‌వో డా.రాజేష్, ఎస్ఇలు కృష్ణారెడ్డి, ప్రవీణ్‌చంద్ర, హెచ్‌వో రమేష్, డిప్యూటి కమీషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టీజీపిఎలో నూతన కమిటీ ఎన్నిక అవాస్తవం



## ఖండించిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షులు

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

టిజిపి రాష్ట్ర శాఖ పక్షాన హైదరాబాద్‌లోని మౌలాలి పాఠశాలలో జీటీపి రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, జీటీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారి, జీటీపి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు విశ్వనాథం గుప్తా, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఇటీవల( ఆదివారం) హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జీటీపిఏకు సంబంధం లేని కొంత మంది వ్యక్తులు ఓ సమావేశం ఏర్పాటు చేసుకొని జీటీపిఎలో నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నిక జరిగిందని పత్రిక ప్రకటన ఇవ్వడం జరిగింది. జీటీపి పేరును వాడుకొని ఇచ్చిన ఈ ప్రకటన న్యాయబద్ధంగా సరికాదని చట్ట సమ్మతం ఏమాత్రం కాదని సోమవారం జరిగిన సమావేశంలో రాష్ట్ర జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రకటనను జీటీపి రాష్ట్ర శాఖ ఖండిస్తూ తీర్మాణం చేసింది. ఈ అంశాలను హైదరాబాద్‌లో ఒక ప్రకటనలో వెల్లడిస్తూ జీటీపి రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్, జీటీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారి, జీటీపి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీవిశ్వనాథం గుప్తా, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్‌లతో పాటు హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాలాల కృష్ణారావు, నల్గొండ జిల్లా అధ్యక్షులు దూదిగామ స్వామి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు పాషం కృష్ణమూర్తి, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల శ్రవణ్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నర్సింహా, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు, ముక్తకంఠంతో ఖండించారు.

# ఉత్తర్‌ప్రదేశ్ కంటోన్మెంట్ ఎమ్మెల్యేకు ఘన వీడ్కోలు

వరంగల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్

వరంగల్ ఆగష్టు 28 ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్రశాఖ ప్రవాసి ప్రోగ్రాంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజవర్గంలో గతవారం రోజులుగా పర్యటించిన ఉత్తర్‌ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజయ్ బన్సాలీకి సోమవారం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వారం రోజులుగా వరంగల్ తూర్పులో పార్టీ కార్యకర్తలను అనుబంధ సంఘాలకు దశ దిశ నిర్దేశం చేసారని అన్నారు. వాణిజ్య వ్యాపార వర్గాల ప్రజలను అన్నివర్గాల కుల సంఘాలు ప్రజా సంఘాలు కార్మిక సంఘాలు విద్యార్థి సంఘాలను కలిసి పార్టీ బలోపేతానికి కృషి చేసి తిరిగి ఉత్తర్ ప్రదేశ్‌కు వెళ్లారు. ఈ వారం రోజుల్లో ఆయనతో పర్యటన వరంగల్ తూర్పులో రాజకీయంగా ఎన్నో అనుభవాలు ఆలోచనలు నేర్పిందని ఆయనకు తూర్పు బిజెపి శ్రేణుల తరుపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# హైవే రోడ్డు పనుల్లో కదలిక

(మొదటి పేజీ తరువాయి..)

అంతేకాకుండా రోడ్డు ఇరుకుగా ఉండడంతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు వేగంగా వెళ్లడంతో ఢీ కొని ప్రయాణికులు మృత్యువాత పడుతున్నారు. శతాబ్దాల కాలంగా రోడ్డు వెడల్పు పనులను ఎవరూ పట్టించుకోలేదు. జిల్లా ఇంచార్జ్ మంత్రి అయిన సత్యవతిరాథోడ్ మేడారం, తాడ్వాయి వచ్చిన సందర్భంగా గ్రామస్తులు జడ్పీచైర్మన్ బడే నాగజ్యోతి హైవే రోడ్డు వెడల్పు పనుల విషయాన్ని ఆమె దృష్టికి తెచ్చారు. దీంతో సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్ళి రోడ్డు వెడల్పు చేసేందుకు రూ.30కోట్ల నిధులను మంజూరు చేయించారు. నిధులు మంజూరు చేసి ఏడాది కాలం కావస్తుంది. పనులను చేపట్టడంలో ఆ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేశాడు. అంతేకాకుండా సంబంధిత శాఖ అధికారులు కూడా రోడ్ల పనులపై పట్టించుకోవడం లేదు. మరోసారి ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. దీంతో రోడ్డు కాంట్రాక్టర్ సంబంధిత శాఖ అధికారులపై జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎట్టకేలకు హైవే రోడ్డు వెడల్పు పనులు సోమవారం మొదలు పెట్టారు. మిషన్లతో మట్టి చదును చేసే పనులు ప్రారంభించారు. మేడారం జాతర సమీపిస్తుండడంతో ఈ రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నారని పలు గ్రామాల ప్రయాణికులు అంటున్నారు. గతంలో రోడ్డు ఇరుకుగా ఉందని ఎన్నో దఫాలుగా చెప్పినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోలేదు. మేడారం మహాజాతర ఇంకా ఐదు నెలలే ఉండడంతో రోడ్డు పనులు చేశారని ఆరోపిస్తున్నారు. తాడ్వాయిలోని హైవే రోడ్డు పనులు ప్రారంభం కావడంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా రోడ్డు పనులు చేస్తుండడంతో రోడ్డుకు ఇరువైపుల గల దుకాణాలు, స్థానికుల ఇండ్లు, కులగొట్టడంతో చాలా మంది దుకాణా దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకే అనుమతి పొందామని చేసేదేమీ లేదని ప్రజల కోసమే రోడ్డు వెడల్పు పనులు చేస్తున్నామని సంబంధిత శాఖ అధికారులు తెలిపారు.

## వరకట్నం మరణం కేసులో.. 10సంవత్సరాలు జైలు శిక్ష,రూ.25వేలు జరిమాన

నెల్లికుదురు, ఆగష్టు 28, ప్రభాతవార్త
మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన గడిసిందు సమత,తన కూతురు ఐన గడిసందు పూజకు 2018లో కురివి మండలం నేరడ గ్రామానికి చెందిన రుద్రారపు సత్యం శశిరేఖల కుమారుడైన రుద్రారపు సురేష్‌తో రూ.5లక్షల తోపాటు 51/2 తులాల బంగారం ఒప్పుకుని మొత్తం బంగారం 31/2 తులాలతోపాటు నగదు రూ.1లక్షను ఇచ్చి వివాహం జరిపించినారని, పెండ్లీ అయిన 1సంవత్సరం పాటు తన కూతుర్నీ భర్త,అత్తమామలు బాగాను చూసు కున్నారని,అతర్వాత తన కూతుర్నీ మిగితా ఖట్నం డబ్బులు తెమ్మని భర్త,అత్తమామలు మానసికంగా,శారీరకంగా వేధిస్తూ తనను అనుమానించే వారని పెద్దమనుష్యుల సమక్షంలో చెప్పగా మాట్లాడి కాపురానికి పంపినా రని,తర్వాత వారికి ఒక్క కుమారుడు జన్మించాడని,తన కూతురు డిగ్రీ ఫైనల్ ఇయర్



పరీక్షలు రాయడానికి భర్తతోపాటు అత్త పూజా ఆలేరుకు పంపి మిగితా ఖట్నం డబ్బులు తెస్తేనే కాపురానికి రమ్మని గొడవచేసి వెళ్ళారని తేది 06/10/2020న డిగ్రీ పరీక్షలు రాసి ఇంటికి వచ్చి భర్త,అత్తమామలు మిగిలిన ఖట్నంతోపాటు వారి అనుమానాలు భరించలేక ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో వంట గదిలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని చనిపోయిందని మృతురాలు తల్లి గడిసందు సమత ఫిర్యాదు మేరకు ఎస్సై ఫణిదర్ 304..బి,498..ఏ,ఆర్/డబ్లు 34ఐపిసి,సెక్షన్ 3మరియు4 డిపి చట్టం కేసు నమోదు చేసి డిఎస్‌పి వెంకటరమణకు సమాచారం అంది ంచగా,డిఎస్పీ ఇన్వస్టిగేషన్‌లో సాక్షులను సేకరించి చార్జీషీట్ దాఖలు చేశారు.ఇట్టి కేసు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట అండ్ సెషన్సు కోర్టులో ట్రయల్‌కురాగ, కోర్టు కానిస్టేబుల్ కోర్టులో సాక్షులను హజరువర్చగా పబ్లిక్ ప్రాసిక్యుటర్ చిల కమరి వెంకటేశ్వర్లు తన వాదనలు వినిపి ంచారు.ఈ కేసులో సాక్షులను విచారించిన ప్రిన్సిపల్ డ్రిస్ట్రిక్ట్ అండ్ సెషన్ జడ్జు పి.చంద్రశేఖర ప్రసాద్ మహబూబాద్ నిందులకు తేది 28/08/2023న 10సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.25వేలు జరిమాన విధించారు. నేరస్తులకు శిక్షపడేలా ట్రయల్ నడిపించిన పబ్లిక్ ప్రాసిక్యుటర్ చిలకమరి వెంకటేశ్వర్లు,కోర్టు కానిస్టేబుల్ నరేందర్, ఎన్ శ్రీనివాస్‌రావు,కోర్టు లైజన్ అఫీసర్ వెంకటచారి,ఇన్వస్టిగేషన్ చేసిన ఎస్సై ఫణిదర్,డిఎస్పీ వెంకటరమణ,ఎస్సై క్రాంతి కిరణ్, తొర్రూరు సిఐ సత్య నారాయణ,డిఎస్పీ వెంకటేశ్వర్‌రబాబులను జిల్లా ఎస్పీ శరత్ చంద్రభవార్‌లను అభినందించినట్లు తొర్రూరు డిఎస్పీ వెంకటేశ్వర బాబు తెలిపారు.

## చలో హైదరాబాద్ సెప్టెంబర్ 1న జరుగు మహాధర్నను విజయవంతం చేయాలి



నెక్కొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త
ఛలో హైదరాబాద్ సెప్టెంబర్ 1న జరుగు మహాధర్నను విజయవంతం చేయాలని డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బానోతు జాన్ నాయక్ అన్నారు.సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ,సమస్యల పరిష్కారానికై ఉపాధ్యాయ సం ఘాల పోరాట కమిటీ చేపట్టిన దశల వారి పోరాల కార్య క్రమంలో భాగం గా సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే మహాధర్నను జయప్రదం చేయాలని కోరుతూ డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనలు చేపట్టింది.ఈ పర్యటనలో భాగంగా డిటిఎఫ్ బాధ్యులు సోమవారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి రావడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జూన్ 30వ తేదీతో మొదటి వేతన సవరణ కమిషన్ గడువు ముగిసినందున రెండవ వేతన సవరణ కమిషన్‌ను వెంటనే ఏర్పాటు చేసి, కమిషన్ సిఫార్సులు వచ్చేంతవరకు మధ్యంతర భృతి(ఐ ఆర్) చెల్లించాలని,ఉపాధ్యాయుల ప్రమోషన్లు,బదిలీల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని,కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,హెల్త్ కార్డులు సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని మండలంలో పలు పాఠశాలలు తిరిగి వారికి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు బి బాలాజీ శ్యామ్ సుందర్, డిటిఎఫ్ నాయకులు కుమారస్వామి, సత్యనారాయణ, యాదగిరి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యో మండల సభ.. క్రమేణా మసకబారుతుంది..!

**- ఇప్పటికి రెండు పర్యాయాలు ఫోరం లేక వాయిదా - మరొకసారి మొక్కుబడిగా కొనసాగింపు - అంతర్గత విభేదాలతో అనిశ్చితి - ప్రజా సమస్యలపై చర్చ జరిగేదెప్పుడో..? - అధికారులు సైతం అంతంత మాత్రమే హాజరు**

చెన్నారావుపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త
ప్రజల సమస్యలను చర్చించి పరిష్కారమార్గం చూపేందుకు నిర్వహించే మండల సభకు ఫోరం సమస్యతో కొట్టుమిట్టాడుతుంది. దీంతో ప్రత్యేకతను సంతరించుకునే మండల సభ మండలంలో క్రమేనా మసకబారుతుంది. చెన్నారావుపేట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన జరగాల్సి ఉంది. ఇందుకు ఎంపిడివో ముందస్తుగానే ప్రజాప్రతినిధులకు అధికారులకు సమాచారం చేరవేశారు. దీనికి అనుగుణంగా ఉదయం 11.30గంటలకు సభ కొనసాగాల్సి ఉంటుంది. సమావేశం హాల్‌లో ఎంపిపి విజేందర్, ఎంపిడివో భారతిలు వేదికపై చేరుకున్నారు. రెండు, మూడు శాఖలు మినహా ఇతర శాఖల అధికారులు సమావేశానికి రాలేక పోయారు. అంతేగాక మండల సభ నిర్వహించేందుకు సభ్యుల్లో 2/3 వంతు హాజరుకావాల్సి ఉంటుంది. అలాంటిది సమయం 12 దాటిన మొత్తం ఎంపిపి మినహా 10మంది సభ్యులు రాలేక పోయారు. దీంతో సమయం దాటిపోతుండటంతో ఫోరం లేక సభను వాయిదా వేస్తున్నట్లు ఎంపిడివో పేర్కొన్నారు. ఇక కనీసం మండలంలో 30 గ్రామ పంచాయతీలు ఉండగా ఏ ఒక్క గ్రామ సర్పంచ్ సైతం మండల సభకు దూరంగా ఉండిపోయారు.

### రెండు పర్యాయాలు వాయిదా..

కాగా ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల సభను ఎంపిపి అధ్యక్షతన నిర్వహిస్తుంటారు. మండలంలో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చి చర్చ కొనసాగించి అధికారుల సమక్షంలోనే పరిష్కార మార్గాలు కనుగొంటారు. ఇప్పటికి రెండు పర్యాయాలు ఫోరం లేక మండల సభ వాయిదా పడింది. మరొక సారి మండల సభ కేవలం సభ్యులతోనే మొక్కుబడిగా ముగించారు.

### తొలగని అనిశ్చితి సమస్యలు పక్కదారి..

కాగా మండలంలో అధికార పార్టీ పాలకవర్గంలో అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. అవిశ్వాసం పెట్టాలంటూ అధికార పార్టీ ఎంపిటిసిలు గతంలో తీర్మాణించగా దీనిపై ఎంపిపి కోర్టును ఆశ్రయించగా స్టేవిధించింది. దీంతో అవిశ్వాసం జరగకుండా పోయింది. ఆ



తర్వాత జరిగినా పలు రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఎంపిపి, ఎంపిటిసి సభ్యుల మధ్య దూరం పెరిగిపోయింది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన మండల సభకు సభ్యులు గైర్హాజరయ్యారు. దీంతో మండలంలో నెలకొన్న సమస్యలు పక్కదారి పట్టాయి. మంజూరి అయిన నిధులు, చేపట్టబోయే అభివృద్ధి పనులపై తీర్మాణాలు అలాగే సమస్యలపై చర్చించాల్సి ఉంది పోయి అలాంటివి క్రమేణా ఉనికిని కోల్పోతున్నాయి. దీంతో అధికారులు సైతం అలా వచ్చి ఇలా వెళుతున్నారు. ప్రజాప్రతినిధులకే ఐక్యత లేనప్పుడు తాము మాత్రం చేసేది ఏముందంటూ నిట్టూరుస్తున్నారు. ఇలా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు సమస్యలపై సభలో చర్చించాల్సింది పోయి ఇలా దూరంగా ఉండటం మంచిది కాదంటున్నారు. ఎలాంటి బేధాభిప్రాయాలు ఉన్నప్పటికి వాటిని పక్కనపెట్టి ప్రజల సమస్యలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. మరోసారి చేపట్టే మండల సభనైనా పూర్తి స్థాయిలో నిర్వహించేలా చూడాల్సిన బాధ్యత వారందరిపై ఉందంటున్నారు.

## నేరాలు-దారుణాలు

### కాంగ్రెస్ నాయకుడికి బలరాంనాయక్ పరామర్శ

కేసముద్రం రూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త



మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పాల్వాయి మల్లేష్ గత కొన్నిరోజులుగా అనారోగ్యం బారిన పడడంతో సోమవారం కేంద్ర మాజీమంత్రి పోరిక బలరాంనాయక్ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్థికసాయం చేసి ధైర్యంగా ఉండాలని, అండగాఉంటామని భరోసా కల్పించారు. ఆయన ఆరోగ్యం తొందరగా కొలుకోవాలని భగవంతున్ని ప్రార్థించినట్లు తెలిపారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి బండారు వెంకన్న, గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు కొమురయ్య, కుమారస్వామి తదితరులు ఉన్నారు.

### బ్యాంకులో డ్రా చేసిన రూ.80వేలు అపహరణ

**- ఎస్‌బిఐ బ్యాంకులో మహిళ ఘాతుకం**



పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త
పరకాల పట్టణంలోని ఎస్‌బిఐ శాఖలో డ్రా చేసుకున్న రూ. 80వేల రూపాయలను ఒక మహిళా చాకచక్యంగా అపహ రించింది. జయశంకర్‌భూపాలపలనఇల జిల్లా రేగొండ మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన బక్కెర రాజమ్మ తన రెండు నెలల స్వాతంత్ర్య సమరయోదురాలి డబ్బులు విడిపించుకుంది. ఆ డబ్బు నుంచి పెట్టుకొని తన కూతురితో కలిసి బయటికి వస్తున్న క్రమంలో గుర్తు తెలియని మహిళా ఆడబ్బును దొంగలించింది. ఆ సంఘటనల సమాచారం పోలీసులకు అందించడంతో పోలీసులు సీసీ కెమెరాను పరిశీలించి ఆ చోరురాలి కోసం వెతకడం ప్రారంభించారు.

### గంగమ్మ ఆలయంలో చోరీ

కురవి, ఆగస్టు28, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పెద్దచెరువు వద్ద యాదవులు ప్రతిష్టాత్మకంగా నిర్వ హించిన గంగమ్మతల్లి ఆలయంలో ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగులగొట్టి ఆలయంలోని రూ.50వేల సామాగ్రిని అపహరించుకపోయారు. ఆలయ సిబ్బంది పోలీసులకు పిర్యాదు చేయగా ఎస్సై సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి ఆలయాన్ని పరిశీలించారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

### పాలేరువాగులో పడి వ్యక్తి మృతి

మరిపెడ, ఆగస్టు28, ప్రభాతవార్త



పాలేరువాగులో స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి వాగులో పడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని తాళ్లఊకల్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కారింగుల వీరన్న(45) ఆయన దశదిన కర్మలు నిర్వహిస్తుండగా పాలేరువాగులో స్నానం చేస్తున్న క్రమంలో కాలుజారి వాగులో పడి మృతిచెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ ఎస్సై నిమ్మతోట జీనత్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# సంఘాలపై బురదజల్లాడాన్ని వ్యతిరేఖిస్తున్నాం

**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

తమ స్వార్థ ప్రయోజనాల కోసం బిఆర్ఎస్ నాయకులు ప్రజా సంఘాలపైన బురదజల్లాడాన్ని తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నట్లు మాలభేరి రాష్ట్ర అధ్యక్షులు పీక కిరణ్, సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి శివరాజంలు తెలిపారు. ఈసందర్భంగా బుర్రి శివరాజ్ మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది వ్యక్తులు పీక కిరణ్‌కు ఫోన్ చేసి ప్రజా సంఘాలలో పని చేయొద్దని వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో పీక కిరణ్ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలకు మేలు జరుగుతుందన్న నమ్మకంతో రాష్ట్ర ఆకాంక్ష చిందింతచేంతవరకు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించాడని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అయి 10సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలు ఏఒక్కటి కూడా టిఆర్ఎస్ పార్టీ అమలు చేయడం లేదని అన్నారు. దళిత సమస్యలపై ఎప్పటికప్పుడు తమ శక్తి మేరకు నీతి నిజాయితీగా నిబద్ధతతో ప్రజల హక్కుల కోసం గొంతెత్తి మాట్లాడుతున్న దళిత సామాజిక వర్గానికి చెందిన పీక కిరణ్‌ను బెదిరిస్తూ పాఈర్టలో చేరాలంటూ బెదిరింపులకు గురి చేయడంను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఎవరైతే ఫోన్ చేస్తూ బెదిరిస్తున్నారో వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖను కోరుతున్నట్లు తెలిపారు. పీక కిరణ్‌కు అండగా దళిత, రైతు, కార్మిక సంఘాలు మేధావులు విద్యార్థి సంఘాలు అందరూ కూడా అండగా ఉంటారని తెలిపారు. పీక కిరణ్ మాట్లాడుతూ..ప్రజల హక్కుల కోసం గొంతెత్తి మాట్లాడుతున్న నాగొంతును మూఫియడానికి కొంతమంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్ధరాత్రి



ఫోన్లు చేస్తూ నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదనకు గురయ్యారు. సోషల్ మీడియాలో ప్రజాసంఘాలపై డబ్బులు వసూలు చేస్తున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేస్తూ ప్రచారం చేస్తున్నారని వీటినంతటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈవిషయం పట్ల కాటారంలోని అంబేద్కర్ విగ్రహం బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈసమావేశంలో నీరటి శ్రీధర్, మాతంగి సంపత్, దాసరి రమేష్, వావిళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు బిజేపి కృషి ఎనలేనిది

**-అఖిల పక్షం ఆధ్వర్యంలో కీలక పాత్ర పోషించింది బిజేపినే -కాంగ్రెస్, బిఆర్ఎస్ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరు -బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి**

**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

కాటారం, మల్హార్‌రావు, మహాముత్తారం, మహదేవపూర్, పలిమెల ఐదు మండలాలను కలుపుకొని కాటారంను రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని గతంలో అఖిలపక్షంగా జేఏసీ ఏర్పాటు చేసి అందులో బిజేపి పార్టీ కీలక పాత్ర పోషించిందని బిజేపి కాటారం మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేమే ఉద్యమం



చేశామని చెప్పుకోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు విధానాలను, తప్పుడు మాటలతో కాటారం సబ్ డివిజన్ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ కూడా రెవెన్యూ డివిజన్ అవసరం లేదని, జేఏసీలో భాగస్వాములు కాలేదన్నారు. రెవెన్యూ డివిజన్ తెచ్చామని చెప్పుకునే కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలో ఒకటే ఎజెండాగా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ప్రజలు ఈరెండు పార్టీలను నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి, నాయకులు పూసాల రాజేంద్ర ప్రసాద్, రవీందర్, బొగ్గుల నాగరాజు పాల్గొన్నారు.

## పాగోట్టుకున్న ఫోన్‌ల అప్పగింత

**-పోలీసుల సేవలను అభినందిస్తున్న ప్రజలు**

**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**



కాటారం మండలకేంద్రంలో ఇటీవల కాటారం మండలకేంద్రానికి చెందిన మంత్రి నరేష్, మొగుళ్లపల్లి మండలం దుబ్యాలకు చెందిన కట్కూరి నిరంజన్ రెడ్డిల మొబైల్ ఫోన్‌లు పొగోట్టుకోగా వాటిని పోలీసులు నూతన టెక్నాలజీతో ట్రెజ్ చేసి కనుగోన్నారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా 2మొబైల్ ఫోన్‌లను కనుగొని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ వారికి అప్పగించారు. దీంతో కాటారం పోలీసుల సేవలను మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఈకార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**-మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి-రామారావు**

**మహదేవపూర్(కాటారం), ఆగష్టు 28, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టేందుకు నియోజకవర్గం అభివృద్ధి నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఎంపిపి బి.రానిభాయి-రామారావు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సోమవారం ప్రకటించారు. మండలంలోని పలుగుల, రాపెల్లికోట గ్రామాల వద్ద మోడల్ బస్సు షెల్టర్‌ల నిర్మాణం కోసం రూ.6లక్షలు, మహదేవపూర్ బేతేస్తా చర్చ్ వద్ద కమ్యూనిటీ హల్ నిర్మాణంకు రూ.5లక్షలు, కుదురుపల్లిలో సిమెంట్ రోడ్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, మహదేవపూర్ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ భవన్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, బ్రాహ్మణపల్లిలో సిమెంట్ రోడ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు, సూరారం ఎస్సీ కాలనీ దేవాలయం వద్ద కమ్యూనిటీ హల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, కాళేశ్వరం ఎస్సీ కాలనీలో సిమెంట్ రోడ్, ఎస్టీ కాలనీలె సిమెంట్ రోడ్డు నిర్మాణం కోసం రూ.10లక్షలు, కాళేశ్వరం అంబేద్కర్ వద్ద కమ్యూనిటీ హల్ నిర్మాణం కోసం రూ.5లక్షలు, అన్నారం గ్రామంలో సిమెంట్ రోడ్ నిర్మాణం కోసం రూ.5లక్షలు మంజూరు చేసిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఎంపిపి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ప్రకటించారు. త్వరలోనే ఇట్టి అభివృద్ధి పనులను ప్రారంభిస్తామని ఎంపిపి ప్రకటనలో వెల్లడించారు.

## గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని వినతి

**మహాముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**



మండలంలోని దౌత్‌పల్లి, దొబ్బలపాడు తండాను రెండు కలిపి నూతన గ్రామ పంచాయతీని ఏర్పాటు చేయాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్య నరేష్ నాయక్ ఆధ్వర్యంలో దౌత్‌పల్లి, దొబ్బలపాడు తండా ప్రజలు జిల్లా కలెక్టర్‌కు వినతిని అందించినట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. రెండు తండాలు సుమారు 5కిలో మీటర్ల దూరంలో ఉన్న మహాముత్తారం గ్రామ పంచాయతీకి వెళ్లడానికి ఇబ్బందులను ఎదుర్కోంటున్నట్లు తెలిపారు. కావున రెండు తండాలను కలిపి నూతన జీపిని ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## మహిళా ప్రధాన కార్యదర్శిగా మెరుగు సౌజన్య



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

బిజేపి మహిళా మోర్చా మండల ప్రధాన కార్యదర్శిగా మెరుగు సౌజన్య నియమితులైనట్లు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. బిజేపి మంథని నియోజకవర్గ స్థాయి సమావేశంలో ముఖ్య అతిధిగా అస్సాం ఎమ్మెల్యే సుశాంత్ సమక్షంలో బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు బిజేపి కాటారం మండల మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. నియామకానికి సహకరించిన బిజేపి మహిళా మోర్చా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎంపిటీసీ ఉడుముల విజయ రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షురాలు నడిగోట శ్రీవాణీ, మండల, జిల్లా నాయకులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




## మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలి

**- జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ**



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

నాటిన మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ అన్నారు. సోమవారం కాటారం మండలంలోని టికెహెచ్‌హెచ్ ప్లాంటేషన్ సైట్‌ను వారు పరిశీలించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా పనులను రెండు రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఉపాధి ఏపిఓ నేరడ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి, ఉపాధి హామీ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అన్న జ్ఞాపకార్థం..తమ్ముడి దాతృత్వం..

**-వెల్లివిరిస్తున్న రక్త సంబంధం విలువ**



**కాటారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

తండ్రి తర్వాత తండ్రి అంతగా ప్రేమ పంచి..తిరిగిరాని లోకాలకు వెళ్లిన తోడబుట్టిన అన్న కోసం..ఓతమ్ముడి ఆరాటం..పలువురి హృదయాలను కదిలిస్తుంది. ఎక్కడో స్వర్గంలో ఉన్న తన అన్న ఆత్మశాంతించాలని తపిస్తూ..అన్న జ్ఞాపకార్థం పలువురికి సహాయం చేస్తూ రక్తసంబంధం విలువను చాటుతున్నఆడు. కాటారం మండలకేంద్రంకు చెందిన సీనియర్ జర్నలిస్టు వేముల బొర్రాజు గౌడ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ వేముల శ్రీశైలం గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. అన్న ఆత్మకు శాంతి కలగాలని అతని సోదరుడు వేముల బొర్రాజు గౌడ్ ముస్లీం మైనారిటీ వితంతువులకు పది రోజులకు సరిపడా వంట సరుకులను సోమవారం అందించారు. రానున్న రోజుల్లో తన అన్న శ్రీశైలం జ్ఞాపకార్థం మరిన్నీ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని వేముల బోర్రాజు గౌడ్ తెలిపాడు.

## దివ్యాంగులకు ఫెన్షన్ పంపిణీ

**మహాముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త**

మండలంలోని ములుగుపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన దివ్యాంగులకు రూ.4016/-ల ఫెన్షన్ పంపిణీ చేసిన సందర్భంగా సర్పంచ్ దూలం మల్లయ్య గౌడ్ దివ్యాంగులకు అందించారు. ఈసందర్భంగా దివ్యాంగులు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దయ్యాల మీనా, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ, దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల పురోగతిపై సమీక్ష

ప్రభాతవార్త- హన్మకొండ:
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల పురోగతిని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సోమవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు వివిధ శాఖల కార్యదర్శులు హాజరయ్యారు. స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలు, తెలంగాణకు హరితహారం, దశాబ్ది సంపద వనాలు, గొర్రెల పంపిణీ, బీసీ, మైనార్టీలకు ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయం, గృహలక్ష్మి, దళితబంధు, భూపట్టాల పంపిణీ, సామాజిక భద్రత, పింఛన్లు, కారుణ్య నియామకాలు, నోటరీ భూముల క్రమబద్దీకరణ తదితర అంశాలపై కలెక్టర్లతో సమీక్షించారు. స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల ముగింపు ఉత్సవాలలో భాగంగా ఇటీవల చేపట్టిన కోటి మొక్కల నాటే కార్యక్రమంలో లక్ష్యానికి మించి మొక్కలను నాటడం జరిగిందని ఈ కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు జిల్లా కలెక్టర్లను అభినందించారు. రాష్ట్రంలో తెలంగాణకు హరితహారం కింద నిర్ధారించిన లక్ష్యాన్ని దశాబ్ది సంపద వనాల క్రింద నిర్ధారిత లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. హరితహారం కింద చేపట్టాల్సిన ప్లాంటేషన్‌ను సెప్టెంబర్ రెండవ వారంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నుండి కలెక్టర్ సిక్తాపట్నాయక్ అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, డీఎఫ్‌వో లావణ్య, పీడీ డీఆర్‌డీఏ శ్రీనివాస్‌కుమార్, జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఏఎన్ఎంల సమ్మెకు సంఘీభావం తెలిపిన నాయిని

ప్రభాతవార్త- హన్మకొండ:
ఏఎన్ఎంల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని హనుమకొండ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్యశాఖలో 20 ఏండ్ల నుండి పనిచేస్తున్న ఏఎన్ఎంలను రెగ్యూలరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ నెల 15 నుండి ఏఎన్ఎంలు సమ్మెను ప్రారంభించారు. అందులో భాగంగా సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో ఏకశిల పార్కు వద్ద, వరంగల్ కలెక్టర్ ఆఫీస్ దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో చేసిన ధర్నా కార్యక్రమంలో నాయిని పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 1520 ఏఎన్ఎం పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేస్తూ రాత పరీక్ష రాయాలని ఇంగ్లీష్‌లో పరీక్ష ఉంటుందని 49 ఉండ్లు నిండిన వారికి అవకాశం కల్పించిందని, రెండు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఏఎన్ఎంలకు రెగ్యూలరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు. వెయిటేజ్ కాకుండా వారిని రెగ్యూలరైజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొంత సారంగం, టిపిసిసి ప్రధాన కార్యదర్శి బొంత సారంగం డివిజన్ అధ్యక్షుడు వల్లపు రమేష్, టిపిసిసి సోషల్ మీడియా కార్యదర్శి మహమ్మద్ ముస్తాక్, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కేతిడి దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి తరలిరావలి

-మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్



రాయపర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త
పాలకుర్తి మండలంలోని వలమిడి గ్రామంలో సుమారు 100 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన వాల్మీడి శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రతిష్ఠ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు తరలిరావాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నరసింహానాయక్ అన్నారు. మండలంలోని బురాన్‌పల్లి గ్రామంలో శ్రీసీతారామచంద్రస్వామి ప్రచార రథాన్ని రైతుబంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, సర్పంచ్ సూదుల దేవేందర్‌తో కలిసి ప్రారంభించి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభ కార్యక్రమానికి భారీ ఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, గ్రామ పార్టీ ఇంచార్జి ఎండి నయిమ్, ఎంపిటిసి బిజ్జల సంధ్య, సోమన్న, మార్గం సారంగం, స్థానిక బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పార్టీ ముఖ్య నాయకులు సోషల్ మీడియా ప్రతినిధులు, కుట్టు మిషన్ ట్రేనర్లు సీఏలు, మహిళలు, కుట్టు శిక్షణ తీసుకున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టులకు దళిత బంధు ద్వారా ఆదుకోవాలి



ప్రభాతవార్త- హన్మకొండ:
రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న దళిత బంధు పథకం వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న దళిత జర్నలిస్టులకు దళిత బంధు పథకం ద్వారా ఆర్థిక సహాయం చేయాలని దళిత జర్నలిస్టుల ఐక్యవేదిక కన్వీనర్ కంకణాల సంతోష్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వివిధ పత్రికల్లో, ఎలక్ట్రానిక్ మీడియాలో వేతనాలు లేకుండా కేవలం నామమాత్రం లైన్ ఎకౌంట్ మీద ఆధారపడి కుటుంబ పోషణ భారంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పత్రిక యాజమాన్యం, ఎలక్ట్రానిక్ మీడియా యాజమాన్యాలు కనీస వేతనాలు ఇవ్వడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం దళిత బంధు పథకం ద్వారా ఆర్థిక అభివృద్ధి కోసం అమలు చేస్తున్న దళిత బంధు పథకం దళిత జర్నలిస్టులకు అందజేసి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## కేయూ దూరవిద్య పరీక్షలలో 14మంది డిబార్

ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :
కాకతీయ యూనివర్శిటీ పరిధిలో జరుగుతున్న దూరవిద్య డిగ్రీ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలలో 14మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ పరీక్షాకేంద్రం నుంచి 10మంది, వరంగల్ ఎల్‌బీ కాలేజీ పరీక్షా కేంద్రంనుంచి ఇద్దరిని, వరంగల్ ఎస్ఎం డిగ్రీ కాలేజీ నుంచి ఇద్దరిని డిబార్ చేసినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు. వీరిపై నిబంధనల ప్రకారం చర్యలు ఉంటాయని వారు తెలిపారు.

## పరకాల గడ్డను బీసీల అడ్డగా మార్చాలి

– బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు

పరకాల, ఆగస్టు 28, ప్రభాతవార్త
ఓటు మనదే, సీటు మనదే అనే నినాదంతో ఓటును బీసీ అభ్యర్థులకు వేసి పరకాల గడ్డను బీసీల అడ్డగా మార్చాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక రిటైర్డ్ ఉద్యోగుల భవనంలో సోమవారం ఆ సంఘం నియోజకవర్గ ఇంచార్జి ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ అధ్యక్షతన ఈ నెల 10న హైదరాబాద్‌లో జరిగే బీసీల సింహగర్జన సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణగౌడ్, కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర్ర రాజుగౌడ్ తదితర రాష్ట్ర నాయకుడు మాట్లాడుతూ అలాగే ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి హాజరయ్యారు. సింహగర్జనకు బీసీలందరు వేలాదిగా తరలిరావాలన్నారు. అన్ని రాజకీయ పార్టీలు 60 శాతం బీసీ అభ్యర్థులకు టికెట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎ.రాజమౌళి, ఏ. నాగరాజు, బి. ఆనందం, టి.రవీందర్, కే. అశోక్‌గౌడ్, టి.శోభారాణి, డి.రజని(రుద్రమ), పి.ఓంకార్, జి.స్వామి, పి.బాలక్రిష్ణ, గొల్కొండ రాజు, బీసీ కులాల నాయకులు పాల్గొన్నారు.






## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకుల సమ్మెను జయప్రదం చేయండి



ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 28 ప్రభాతవార్త :
రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు 1445మందిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి సెప్టెంబరు 1వ తేదీ నుంచి జరగబోయే 12విశ్వవిద్యాలయాలలో సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ పిలుపునిచ్చారు. సోమవారం యూనివర్శిటీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ముందు జరిగిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ ఆల్ యూనివర్శిటీస్ కాంట్రాక్టు టీచర్స్ జేఏసీ చైర్మన్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ గత 125రోజుల నుంచి విశ్వవిద్యాలయాలలో వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు చేస్తున్నా కానీ ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం మూలంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ సమ్మె చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తూర్పాటి వెంకటేశ్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ వీణ, సుధీర్, వాణిశ్రీ, యశస్విని, కిషన్, కిరన్, శ్రీజ, సాయితరుణ్, స్వప్న, సాహితి, అర్చన, దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సెంటు భూమి ఇవ్వలేని బ్రాష్ పాలకులకు తగిన బుద్ధి చెప్పాలి

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు

ప్రభాతవార్త- హన్మకొండ:
టిఆర్ఎస్ పదేళ్ల పరిపాలనలో పేదలకు సెంటు భూమి ఇవ్వలేని చేతకాని పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కురవి శివారులోని సిపిఐ ఆధ్వర్యంలో వేసిన గుడిసెల ప్రధాన కూడలిలో ముఖ్య అతిథిగా హాజరైన తక్కళ్లపెల్లి శ్రీనివాసరావు అరుణ పతకాన్ని ఎగురవేసి తదనంతరం జరిగిన గుడిసె వాసుల సమావేశంలో మాట్లాడుతూ ఓట్ల జిమ్మిక్కులతో గృహలక్ష్మి, దళితబంధు, బీసీ రుణాల పేరిట హడావుడి చేస్తూ సర్వేలు నిర్వహిస్తూ దొడ్డి దారిన టిఆర్ఎస్ ఎమ్మెల్యేల సిఫారస్ మేరకు అతి కొద్ది మందికి మంజూరి చేయడం ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. పదేళ్ల పాలనలో గుర్తుకురాని సంక్షేమ పథకాలు ఓట్ల ముందర ప్రజలను దగాచేసి తమ రాజకీయ గిమ్మిక్కులతో మరోకసారి అధికారం చేపట్టడానికి అడ్డమైనదారులు తొక్కే కుయుతక్తులకు పాల్పడాలని ప్రజలు తమ రాజకీయ చైతన్యముతో తిప్పికొడుతారని తీవ్రంగా విమర్శించారు. పేదలకు జాగాదొక్కేవరకు సిపిఐ నిరంతర పోరాటాలు కొనసాగిస్తుందని కేసులను బెదిరింపులకు కమ్యూనిస్టులు భయపడరని నిరంతరం ప్రజల హక్కుల కోసం నిలబడి కలబడతారని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, దోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్ల సుధాకర్‌రెడ్డి, మండల కార్యదర్శి కరుణం రాజన్న, పోగుల శ్రీనివాస్‌గౌడ్, బుర్ర సమ్మయ్య, కన్ని వెంకన్న, బూర్గుల కృష్ణ, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, అప్పాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఖాళీ అవుతున్న ప్రతిపక్షం



**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త**

నర్సంపేటలో ప్రతిపక్ష పార్టీలు కనుమరుగై పోతున్నాయి.వరుసగా బిఆర్ఎస్ గూటికి వలస వెళుతున్నారు.కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది.అందుకే అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు.ఈ నమ్మకంతోనే సోమవారం నర్సంపేట రూరల్ మండలం మహేశ్వరం నుండి కాంగ్రెస్,ఇతర పార్టీలకు చెందిన 200 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్ కుటుంబంలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది.సోమవారం బిఆం ఎస్ పార్టీలోకి నూతనంగా చేరిన మహేశ్వరం గ్రామ కార్యకర్తలందరికీ నా శుభాకాంక్షలు అని తెలియజేశారు.బిఆర్ఎస్ పార్టీ నియమాలకు కట్టుబడి,విధేయతతో,నమ్మకంతో అటు పార్టీకి,ఇటు ప్రజలకు సేవ చేయాలని అన్నారు.కార్యకర్తలు పార్టీకి వెన్నుముక లాంటివారు,నమ్మి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన ప్రతి ఒక్క కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు.ప్రతి పక్ష పార్టీలు చౌకబారు విమర్శలు చిల్లర మాటలు మానుకోవాలి,రెచ్చగొట్టే మాటలతో ప్రజలకు ఒరిగేదేమి లేదు అన్నారు.గత నాలుగు సంవత్సరాలుగా నేను ఎమ్మెల్యేగా చేసిన అభివృద్ధి ప్రజల ముందు ఉంచానిని అన్నారు.నర్సంపేట ప్రజల చిరకాల వాంచ రామప్ప-రంగాయ చెరువు,రామప్ప-పాకాల ప్రాజెక్టుతో నీళ్ల తేవడం కళ్ళముందు సాక్షం అది అన్నారు.కరోనా కష్టకాలంలో ఐసోలేషన్ సెంటర్ పెట్టి గ్రామాల్లో వైద్య సేవలు నిరంతరం పర్యవేక్షించి ప్రాణాలు కాపాడినప్పుడు ప్రతి పక్షాలు ఎక్కడున్నాయని అన్నారు. మండలాన్ని -గ్రామాలను కలుపుతూ మారుమూల తండాలకు బీటీ రోడ్లు వేయడం జరిగిందని అన్నారు.100 పడకల ఆసుపత్రి ఉన్న చోట 600 పడకల జిల్లా ఆసుపత్రిని తీసుకొని రావడం,అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గానికి ప్రభుత్వ మెడికల్ కాలేజ్‌ను కూడా మంజూరు తీసుకొనిరావడం జరిగిందన్నారు.రైతు నష్టపోతే గతంలో దిక్కులేకున్నా గౌరవ ముఖ్యమంత్రిని రప్పించి ఎకరాకు 10 వేల రూపాయల పరిహారాన్ని తెప్పించానిని అన్నారు.కనీస అభివృద్ధికి నోచుకొని నర్సంపేటను అద్భుతంగా రోడ్లు, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్‌తో తీర్చిదిదద్దడం జరిగిందన్నారు.టీ-డయాగ్నోస్టిక్ సెంటర్,ప్రతి గ్రామాలలో పల్లె దావకానాలు నిర్మించడం జరిగిందని అన్నారు.రైతులు నష్టపోయారని వాళ్ళ కోసం రూ.75 కోట్లతో రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా సబ్సీడీతో రైతులకు పరికరాలు తేవడం జరిగిందన్నారు.ఇలా చెప్పుకుంటూ పోతే ఇంకా చాలా ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పాలనలో వెలివేయబడ్డ నర్సంపేట ప్రజల బ్రతుకులు మారాయి.10 ఏండ్లు నిద్రపోయిన ప్రతిపక్షాలకు అభివృద్ధి గూర్చి ఏం తెలుస్తదని అన్నారు.10 ఏండ్లు పత్తా లేకుండా పోయి ఎన్నికలనగానే వచ్చి ప్రజల్లో ఉండి అభివృద్ధి జరగలేదని దుర్భాషలాడడం సబబు కాదని ఎమ్మెల్యే అన్నారు.పై చేరికల కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, పార్టీ ముఖ్య నాయకులు, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆదాయ వ్యయం గురించి సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అందించాలి



**నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త**

పాత ముగ్ధంపురం గ్రామం యొక్క ఆదాయం వ్యయం గురించి సమాచార హక్కు చట్టం ప్రకారం సమాచారం అందించాలని సోమవారం నర్సంపేట ఎంపీడీవోకి ఎంసిపిఐయు ఆధ్వ ర్యంలో వినతిపత్రం ఇచ్చారు.అనంతరం ఎంసిప ఐయు వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్ మాట్లాడుతూ పాత ముగ్ధంపురం గ్రామం యొక్క ఆదాయ వ్యయం వివరములు 2019, 2020,2021 22,23 సంవత్సరాల సంబంధించిన నగదు సమాచారం అందించాలని 15వ 14వ ఆర్థిక సంఘం గ్రాంట్లు కింద వచ్చిన నిధులు ఎన్ని వాటికి ఖర్చు చేసిన పనుల వివరములు మరియు కొలతలు పుస్తకములు ఏ బి రికార్డ్స్‌తో సమాచారం అందించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వైకుంఠధామ,పల్లె ప్రకృతి వనాలకు వచ్చిన నిధులు ఎన్ని అని అన్నారు.పల్లె పకృతి వనం,వైకుంఠధామలా దగ్గర పోసిన మొరం మట్టి ఎంత ఖర్చు అనేది వివరించాలి.గ్రామపంచాయతీ వీధి దీపాల పరిధిలో 2019 నుండి 2023 వరకు నిర్వహణపై చేసిన ఖర్చుల వివరాలు రసీదుల వారిగా రిజిస్టర్ యొక్క నకాలుతో సహా వివరాలు ఇవ్వాలని అన్నారు.2019 నుండి 2023 సంవత్సరముల యందు జరిపిన సాధారణ సమావేశాలు ఎన్ని అత్యవసర సమావేశాలు ఎన్ని ప్రత్యేక సమావేశాలు ఎన్ని మరియు సమావేశం యొక్క సభ్యుల హాజరు రిజిస్టర్ వివరించాలని అన్నారు.నకల్ మరియు గ్రామ సభల వివరములు తీర్మానాలు గ్రామసభ సభ్యుల హాజరు శాతాన్ని వివరించాలని అన్నారు.పై వివరములు అన్ని సకాలంలో ఇప్పించచగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో మాదాసి దేవేందర్, మాదాసి రమేష్, మాదాసి సునీల్, మాదాసి చేరాలు, కోడిపుంజుల బాబు, మేకల స్వామి, మాదాసి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో పాల్గొన్న స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు



**నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణానికి చెందిన స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధులు గిరగాని సుదర్శన్ గౌడ్, బెజ్జంకి ప్రభాకర్, పిట్టల సురేందర్, మైస వసంతలు హైదరాబాద్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి వినియోగదారుల సంఘాల ఎన్నికలలో పాల్గొని వివిధ పదవులు పొందారు.హైదరాబాద్ హాబిట్స్‌లోని క్యాక్టో (కాన్ఫడరేషన్ ఆఫ్ ఆల్ తెలంగాణా కన్స్యూమర్స్ ఆర్గనైజషన్) కార్యాలయంలో రాష్ట్ర స్థాయి వినియోగదారుల సంఘాల ఎన్నికలు జరిగాయి.ఎన్నికల అధికారిగా వేముల గౌరీ శంకర్ రావు పాల్గొన్నారు. ఆయన ఆధ్వర్యంలో ఎన్నికల నిర్వహణ జరిగింది.ఈ ఎన్నికలలో రాష్ట్ర స్థాయి ఉపాధ్యక్షులుగా మైస వసంత, ప్రాంతీయ కార్యదర్శిగా గిరగాని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర స్థాయి జాయింట్ సెక్రెటరీగా పిట్టల సురేందర్ మరియు ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్‌గా బెజ్జంకి ప్రభాకర్‌లను తెలంగాణా లోని అన్ని జిల్లాల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం రాష్ట్ర కమిటీ వీరిని అభినందించారు.దీనిలో రాష్ట్ర స్థాయి కార్యదర్శిగా గిరగాని సుదర్శన్ గౌడ్‌ను ఏకగ్రీవంగా తెలంగాణాలోని అన్ని జిల్లాల అధ్యక్షులు కలిసి ఎన్నుకున్నారు.ఈ ఎన్నికలలో విజయం సాధించిన వీరిని ఉమ్మడి వరంగల్ జిల్లా వినియోగదారుల సంఘాలన్నీ అభినందించాయి.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**నెక్కొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు నియోజకవర్గంలోని ఎంతోమంది ఆకర్షితులై గులాబీ గూటికి చేరడం జరుగుతుంది.కేసీఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు.ఈ నమ్మకంతోనే సోమవారం నెక్కొండ మండలం గొల్లపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.నూతనంగా పార్టీలోకి చేరిన వారిని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సంగని సూరి, మాజీ ఎంపీపీ ధోనికేన సారంగం పాని, మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక సోమయ్య, సర్పంచ్ లింగాల విజయ వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు సభ్యులు, క్లస్టర్ బాధ్యులు, పార్టీ ముఖ్యనాయకులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్, ఇతర ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.






## ఏడు కోట్ల రూపాయల పంట నష్టపరిహారం చెక్కుల పంపిణి చేసిన పెద్ది



**ఖానాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ఈ సంవత్సరం మార్చి నెలలో వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు సోమ వారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి 7 కోట్ల రూపాయల చెక్కుల పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా ఎకరానికి 10వేల రూపాయల నష్టపరిహారం ఒక కేసిఆర్ ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. రాష్ట్రం మొత్తంలో 151 కోట్ల పంట నష్టం నిధులు విడుదల అయితే దానిలో 42 కోట్ల రూపాయల నిధులను నర్సంపేటకు రావడం జరిగిందన్నారు. సీఎం కేసిఆర్ రైతులకు జరిగిన నష్టానికి కలత చెంది ఏ ఒక్క రైతు కూడా బాదపడకుండా ఉండటం కోసం ఎకరానికి పదివేల రూపాయల నిధులు మంజూరి చేస్తానని ఇచ్చిన హామి మేరకు ఈ రోజు చెక్కులను అందించడం జరిగిందన్నారు. ప్రతిపక్ష నాయకులు వచ్చినప్పుడు చూస్తాములే అన్నవాళ్ళు వారి మొకలు ఎక్కడ పెట్టుకుంటారని ప్రశ్నించారు. అసెంబ్లీలో కూడా సీఎం కేసిఆర్ నోట పాఖాలకు గోదావరి జలాలు తీసుకొచ్చిన ఘనత నాదే అని చెప్పడంతో నా జన్మధన్యం అయ్యిందని ఎమ్మెల్యే అన్నారు. కొందరు ప్రతిపక్ష నాయకులు వారి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని కొన్ని విషయాలను వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. వ్యవసాయ పనిముట్లను 50 శాతం సబ్సిడితో ఇవ్వడం జరుగుతుందని అన్నారు. 150 కోట్ల నిధులు మంజూరి అయితే 75 కోట్ల నిధులు ఒక నర్సంపేట నియోజకవర్గానికే రావడం మన అందరి అదృష్టమన్నారు. తొమ్మిది రాష్ట్రాల డీలర్లు టెండర్లు వేయడానికి ముందుకు వచ్చారన్నారు. దీంతో నర్సంపేట పాఖాల తీరు దేశం మొత్తం వినపడేలా చేశానని ఎమ్మెల్యే అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చానని మరోమారు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, ఏడిఎ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్య, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ వెంకటరెడ్డి, అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌ను సందర్శించిన డీసీపీ

**ఖానాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త**



వరంగల్ ఈస్ట్‌జోన్ డీసీపీ రవీందర్ సోమవారం స్థానిక పోలీస్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ రాభోయే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేస్తూ పెండింగ్‌లో ఉన్నటువంటి పిటీషన్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి సిఐ కిషన్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## దుగ్గొండి సాంఘీక సంక్షేమ కళాశాలలో దరఖాస్తుల ఆహ్వానం

**దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త**

దుగ్గొండి మండలంలోని సాంఘీక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీ సీట్లను భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ జి.రజిని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ బిపిసి విభాగంలో ఎస్సీ(18), బీసీ(03), ఎస్టీ(02) సీట్లు ఖాళీగా ఉన్నాయని పేర్కొ న్నారు. అర్హత కలిగిన విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందని ఆసక్తిగల పదవతరగతి పాస్ అయిన విద్యార్థులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్లతో ఈ నెల 31వ లోపు కళాశాలలో సంప్రదించాలని ఆమె తెలిపారు.

# జగదీశన్న కుటుంబానికి రూ.1 కోటి 50 లక్షలు

**బిఆర్ఎస్ పార్టీ ఆర్థిక సహాయం**
**మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత**



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఇటీవల ఆకస్మికంగా మృతి చెందిన ములుగు జడ్పీ చైర్మన్ దివంగత కుసుమ జగదీశన్న కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ రూ.1 కోటి 50 లక్షలు ఆర్థిక సహాయం అందించారు. గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, జలవనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ వి. ప్రకాశ్, ఎంపీ మాలోతు కవిత జగదీశన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ కుటుంబానికి ఆసరాగా ఉంటామని, పిల్లల చదువుకు అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ఈ కార్య క్రమంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, భద్రాచలం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకటరావు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## అమిత్ షాకు స్వాగతం పలికిన రాజు నాయక్



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఖమ్మంలో బిజెపి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన రైతు గోస బిజెపి భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ములుగు జిల్లా నుండి బిజెపి పాలసీ అండ్ రీసెర్చ్ తెలంగాణ ఇంచార్జ్ భూక్య రాజు నాయక్ స్వాగతం పలికాడు. బహిరంగ సభకు హెలీ క్యాప్టర్‌లో విచ్చేసిని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు హెలీ ప్యాడు వద్ద భూక్య రాజు సాదరంగా స్వాగతం పలుకగా అమిత్ షా ఆయనతో కరచాలనం చేశాడు. ఆయనను అక్కడి నుండి బహిరంగ సభకు తోడ్కొని పోయారు. ఈ సందర్భంగా రాజు నాయక్ సోమవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఖమ్మం జరిగిన బహిరంగ సభతో ప్రజల్లో, కార్యకర్తల్లో, నాయకుల్లో నూతన ఉత్సాహం వచ్చిందని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కమలం వికసించడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. గత ఎన్నికలో కేసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మరిచారని, బిజెపి పాలనలో తెలంగాణలో రైతులు సంతోషంగా ఉంటారని భూక్య రాజు నాయక్ తెలిపారు.

# ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**ముదిరాజు మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాదు సఘు**



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే సీటు కేటాయించకపోవడం సిగ్గుచేటని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాదు రఘు ఆవేదన చెందారు. ములుగు జిల్లా కేంద్రంలో ఆయన సోమవారం మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు 20 ఎమ్మెల్యే సీటు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వక పోవడం ముదిరాజులను అవమానించినట్లేనని ఆయన తెలిపారు. 5 శాతం ఉన్న రెడ్డిలకు 40 సీట్లు, 0.5 శాతం ఉన్న వెలమలకి 11 సీట్లు, 1 శాతం ఉన్న కమ్మ కులానికి 5 ఎమ్మెల్యే సీట్లు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. 60 శాతం ఉనన బీసీలకు 22 స్థానాలు కేటాయించారని అన్నారు. 60 లక్షల జనాభా ఉన్న ముదిరాజులకు ఒక్క ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని, ఇక సామాజిక న్యాయం ఎక్కడ ఉందని ఆయన ప్రశ్నించారు. బీసీ బంధులో కూడా ముదిరాజులకు మొండి చేయి చూపించారని, బీసీ డీ నుండి బీసీ ఏ గా మార్చడానికి సుప్రీం కోర్టు తీర్పునిచ్చిన కూడా ఇప్పటివరకు తెలంగాణ ప్రభుత్వ జీవో ఇవ్వలేదని దీనితో ముదిరాజులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలిపారు. 50 సంవత్సరాలు నిండిన మత్స్యకారులకు పింఛన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణిస్తే ఇచ్చేటువంటి భీమా డబ్బులు రూ. 5 లక్షలు 2017 నుండి నేటి వరకు రాలేదని ఆయన అన్నారు. 119 నియోజవర్గాల్లో ముదిరాజులు 20 నియోజకవర్గాల్లో మా ఓట్లు వేసుకుంటే గెలుస్తామని, ఇంకో 40 స్థానాల్లో ఒకటి రెండు కులాలను కలుపుకుంటే 30 నియోజకవర్గంలో గెలుపు ఓటములను డిసైడ్ చేస్తామని తెలిపారు. ములుగు నియోజవర్గంలో 30 వేల ముదిరాజు ఓట్లు ఉన్నాయని, మా కులానికి జరిగిన అన్యాయాన్ని తట్టుకోలేకపోతున్నామని, ఓట్లు మావీ సీట్లు మీవా అన్ని సాదు రఘు ప్రశ్నించారు. రాబోయే రోజుల్లో ముదిరాజులు ఐక్యంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

## బూటకపు బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలి



**నల్లబెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామిలను విస్మరించి కొత్త పథకాల పేరుతో ప్రజలను బూటకపు మాటలతో నమ్మిస్తున్న బిఆర్ఎస్ పార్టీని తరిమికొట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నారక్కపేట గ్రామంలో గడప గడపకు యువజన కాంగ్రెస్ అనే కార్యక్రమం ఆ సంఘం మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొలిపాక పైడి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ ఆడపిల్లలకు 500కే గ్యాస్ సిలెండర్, నిరుద్యోగులకు నెలకు 4వేల చొప్పున నిరుద్యోగ బృతి వృద్దులకు, వితంతువులకు, నాలుగువేల రూపాయల పెన్షన్ ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఎలాంటి రుగ్మతలకైనా ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స అందజేయడంతో పాటు అమరుల తల్లిదండ్రులకు 25వేల పెన్షన్, అమరుల కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం లాంటి మరెన్నో పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని ఆయన పేర్కొన్నారు. నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం గడప గడపకు కాంగ్రెస్ పార్టీ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాభోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి సంక్షేమ పనులను ప్రజలకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అద్యక్షులు బేతి భరత్, గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తె నవీన్, ఉపసర్పంచ్ వడ్లూరి రమేష్, దుకిరె నవీన్, మండల కార్యదర్శి పెంతల రాజు, రాకేష్, సిద్దస్వామి, విద్యాకమిటీ చైర్మన్ కోడూరు రాయసాబ్, రాజు, రంజిత్, రాంబాబు, సురేష్, సాంబమూర్తి, కొలిపాక పైడి, సుమన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ భవనాల నిర్మాణానికి భూమిపూజ



**నల్లబెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త** మండలంలోని మూడు చెక్కలపల్లి, బజ్జుతండా గ్రామాలలో ఇటీవల ప్రభుత్వం మంజూరి చేసిన గ్రామపంచా యతీ నూతన భవనం నిర్మాణం కోసం స్థానిక సర్పంచ్‌లు జాటోతు పద్మ తిరుపతినాయక్, పూల్‌సింగ్ అధ్యక్షతన భూమిపూజా కార్యక్రమాన్ని సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరి అయ్యాయని వారు గుర్తు చేశారు. అనతి కాలంలోనే భవన నిర్మాణ పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా.జాటోతు ఉషాఉదయ్‌సింగ్, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, సంబంధిత శాఖ డీఈ చందర్, ఎంపిటిసిలు అజ్మీరలక్ష్మి సామ్య, సపావట్ దేవ్‌నాయక్, సంబందిత ఏఇ సత్యనారాయణ, నాయ కులు దేవేందర్, మంజిలాల్, కిషన్, జాటోతు రవి, జీవుల రామ్‌సింగ్, సోమ్లా, కొమ్మాలు, మంగ్లీ, ఈరన్న, కబీర్, రామల్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

**ములుగు ఎమ్మెల్యే సీతక్క**



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మంగపేట మండలంలోని వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి, డబుల్ బెడ్రూం ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ ములుగు ఎమ్మెల్యే సీతక్క జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంగపేట మండలం లోని వరి ్కంగ్ జర్నలిస్టులు గత 30 ఏండ్లుగా ఇంటి స్థలాలు కావాలని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వానికి వారథులుగా ఉంటూ ఎలాంటి జీత భత్యాలు లేకుండా స్వచ్ఛందంగా ప్రజల కోసం పనిచేస్తున్నారని ఆమె అన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, కిసాన్ సెల్ జిల్లా నాయకుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, మంగపేట మండల వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఉచిత బస్‌పాసులు పంపిణీ చేసిన సర్పంచ్



**వెంకటాపూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండల కేంద్రంలోని జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఉచిత బస్ పాసులను విద్యార్థులకు అందజేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లింగాల రమణారెడ్డి, గ్రామ సర్పంచ్ మేడబోయిన అశోక్ ఎంపీటీసీ పోశాల అనిత వీరమల్లుల చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు జనగాం బాబురావు ఆధ్వర్యంలో జరిగిన జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం రవాణ శాఖ ద్వారా విద్యార్థుల సంక్షేమ కోసం ఉచితంగా బస్ పాసులు ఇచ్చారని వీటిని సద్వినియోగం చేసుకొని శ్రద్ధతో చదువుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రామిండ్ల రాజేందర్, రికార్డు అసిస్టెంట్ సత్యం, నాయకులు చీకుర్తి మధు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ములుగు అసెంబ్లీ స్థానం బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

### బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలి
### పేదల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నాగజ్యోతిది
### కాంగ్రేస్ వారివి తుపాకి రాముని మాటలు, ప్రజలు నమ్మరు
### రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
### రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్ల రాజేశ్వర్ రెడ్డి



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
ములుగు అసెంబ్లీ స్థానం ఈ సారి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కైవసం చేసుకుంటుందని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని లీలా గార్డెన్‌లో జరిగిన ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అధ్యక్షతన, జిల్లా ఇంచార్జి మంత్రి సత్యవతి రాథోడ్ ఆధ్వర్యంలో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పేదల కోసం ప్రాణాలర్పించిన కుటుంబం నుండి నాగజ్యోతి వచ్చిందని, సిఎం కేసిఆర్ ఆమెను బిఆర్ఎస్ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆమెను ములుగు ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉండి, బడే నాగజ్యోతి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన తెలిపారు. కాంగ్రేస్ పార్టీ బోగస్ పార్టీ అని, వారివి తుపాకి రాముని మాటలను, వారి మాటలు ఎవరు నమ్మరని ఆయన పేర్కొన్నారు. ఆశావహులు ఎవరు కూడా అధైర్యపడవద్దని, ములుగు నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తల కష్ట సుఖాల్లో తాను పాలు పంచుకుంటానని తెలిపారు. కేసిఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతన్నారని, తెలంగాణలో పోడు రైతులకు పట్టాలిచ్చి, రైతు బంధు ఇచ్చిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని మంత్రి దయాకర్ రావు వివరించారు. తాను, మంత్రి సత్యవతి రాథోడ్‌లు ములుగు ను దత్తత తీసుకుంటామని అన్నారు. రైతులకు మూడు గంటల కరంటు చాలని రేవంత్ రెడ్డి అనుచిత వాఖ్యలు చేస్తూ తెలంగాణలో రైతుల మనోభావాలను దెబ్బ తీశారని తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్, బీసీలకు, మైనార్టీలకు ఆర్థికాభివృద్ధి కోసం లక్ష రూపాయలు అందజేసి ప్రతి కుటుంబానికి కేసిఆర్ పెద్ద దిక్కుగా ఉంటున్నాడని వివరించారు. తెలంగాణలో సునాయసంగా గెలిచే స్థానం ములుగేనని, 30 వేల పై చిలుకు మెజార్టీతో నాగజ్యోతి గెలుస్తుందని ఆయన జోస్యం చెప్పారు. రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పైసల్లేకున్నా ప్రజాసేవ చేయాలనే గొప్ప ఆశయం ఉన్న అభ్యర్థి, కష్టసుఖాలు తెలిసిన బిడ్డ నాగజ్యోతని ఆమెను గెలిపించుకునే బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. ఉన్నత చదువులు చదువుకొని ప్రజాసేవ చేయాలనే సంకల్పంతో సర్పంచ్‌గా రాజకీయ ప్రస్థానం మొదలు పెట్టి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎదిగిందని పేర్కొన్నారు. ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ సోషల్ మీడియాలో కొంత మంది అభూత కల్పనలు చూపిస్తున్నారని, ప్రజల సోషల్ మీడియాను చూసి నమ్మవద్దని ఆమె అన్నారు. ములుగు జిల్లాలో సంక్షేమం అభివృద్ధిలో మన ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. ములుగు జిల్లాలో సంక్షేమం అభివృద్ధిలో మన ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ములుగు గడ్డమీద గులాబీ జెండాను ఎగురవేసి ములుగు జిల్లాను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. సమావేశానికి వచ్చిన కార్యకర్తలను అందరిని కొంగుచాచి అభ్యర్థిస్తున్నానని, తాను చిన్న నాటి నుండి ఆశ్రమ పాఠశాలల్లో ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యను అభ్యసించి ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నానని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉండే సమస్యలు అన్నీ తనకు తెలుసునని, దివంగత జడ్పీ చైర్మన్ జగదీశన్న మృతి తనను ఎంతో కలిచివేసిందని తెలిపారు. కేసిఆర్ ఆశీర్వదించిన తనను ములుగు నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు, ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో జలవనరుల కమిటీ అభివృద్ధి రాష్ట్ర చైర్మన్ వీరమల్ల ప్రకాశ్, రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి, టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి పోరిక పోమా నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, ఏటూరునాగారం ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, తాడ్వాయి ఎంపీపీ గొంది శ్రీవాణి, తో పాటు పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు గై రుద్రమ దేవి అశోక్, తుమ్మల హరిబాబు, లక్ష్మణ్ బాబు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, వలీయాబీ, మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణారెడ్డి, గడదాసు సునీల్, వేణు, కుడుముల లక్ష్మీనారాయణ, సుబ్బుల సమ్మయ్య, సాయిబాబా లతో పాటు పలువురు ఎంపిటీసీలు, సర్పంచులు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. కాగా ఏటూరునాగారం మాజీ ఎంపీపీ కోనేరు నగేశ్, గద్దల శ్రీరాములు, భాస్కర్ లతో పాటు సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీకి రాగా మంత్రి దయాకర్ రావు గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు.

# దేశానికి కేసిఆర్ శ్రీరామరక్ష

### బిఆర్ఎస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా
### ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్




**ప్రభాతవార్త- హన్మకొండ:**
దేశానికి కేసిఆర్ శ్రీరామ రక్ష అని ప్రభుత్వం చీఫ్‌విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని 3000 మంది కార్యకర్తలు నాయకులతో కలిసి విష్ణు ప్రియ గార్డెన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు మర్రి యాదవరెడ్డి, వ్యవహరించారు. ఈ దేశానికి విశిష్ట అతిథులుగా పాల్గొన్న మాజీ రాజ్యసభ సభ్యులు కేప్టెన్ లక్ష్మీకాంతరావు పాల్గొనగా, ముఖ్య అతిథిగా హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్‌భాస్కర్ ప్రసంగించారు. వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కార్యకర్తలే బిఆర్ఎస్‌కు బలమని, కార్యకర్తలను తాను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. అత్యంత పారదర్శకంగా దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలను నిరుపేదలకు అందజేస్తామన్నారు. నాలుగు సార్లు ఇక్కడ ప్రత్యదర్థులను ఓడించామని 5వ సారి కూడా ప్రత్యర్థులకు ఓటమి తప్పదని, సీఎం కేసిఆర్‌ను మూడవ సారి గెలిపించుకుందాం అని అన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఐదవ సారి కూడా విజయం మనదేనని, 6వ సర్వేలలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం గెలుపులో ముందుర వరసలో వున్నదని చెప్పారు. రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ అధికారంలోకి రావాలి. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని, చుక్క చుక్క నీరు కలిస్తేనే సముద్రం అయినట్టు ఒక్కొక్క నియోజకవర్గం గెలిస్తేనే అనుకున్నది సాధ్యమని, గత నాలుగున్నరేళ్లుగా పనిచేసింది ఒక ఎత్తు. ఈ 100 రోజులు పనిచేసేది మరో ఎత్తు. బిఆర్ఎస్‌లోని ప్రతి కార్యకర్త ఓ సైనికుల్లాగా పనిచేయాలన్నారు. మన పార్టీ కేసిఆర్ చట్టుగా ఉంటేనే మన కుటుంబం అంతా సుఖ సంతోషంగా ఉంటుందని, వృక్షం పచ్చగా ఉంటేనే దాని కింద మనమందరం సేద తీర్చువచ్చుని, కాబట్టి బిఆర్ఎస్ పార్టీలోని ప్రతి కార్యకర్తలు అహర్నిషలు గెలుపు కోసం కృషి చేయాలని, మళ్ళీ మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చేంత వరకు విశ్రమించకుండా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ గుండు సుధారాణి, రైతు రుణ విముక్తి కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ వాసుదేవరెడ్డి, కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్, లైబ్రరి చైర్మన్ అజీజ్‌ఖాన్, మైనార్టీ కమీషన్ మెంబర్ దర్శన్‌సింగ్, పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ జనార్ధన్‌గౌడ్, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీటీ పరీక్షలను పరిశీలించిన జీఎం

**కోల్‌బెల్ట్, ఆగస్టు28, ప్రభాతవార్త**
భూపాలపల్లి ఏరియాలోని అంతర్గత ఉద్యోగులకు ఎంజీటీ 1 ఫేస్ వ్రాత, మౌఖిక పరీక్షలు సోమవారం నిర్వహించగా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు పరిశీలించారు. పట్టణంలోని గనుల వృత్తి శిక్షణ కేంద్రంలో నిర్వహించిన పరీక్షల తీరును జీఎం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.



# రేపటిలోగా పనులు పూర్తి చేయాలి..

### జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**పాలకుర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
సెప్టెంబరు 4న సీఎం కేసీఆర్ పర్యటన ఉన్నందున ఈనెల 30వ తేదీలోగా సంబంధిత పనులు పూర్తి చేయాలని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసిని, ఏసీపీ సురేష్‌లతో కలిసి పాలకుర్తి మండలం వల్మిడి గ్రామం శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయ ప్రాంగణంలో సీఎం కేసీఆర్ పర్యటనపై సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయి



సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీన సీఎం పర్యటన ఉన్నందున ఆలయ పరిసర ప్రాంతాల్లో సెప్టెంబరు 1నుంచి 4వ తేదీ వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు ఇప్పటికే పనుల వారీగా అధికారులను విభజించడం జరిగిందని వారికి కేటాయించిన పనులను పూర్తిస్థాయిలో పనులు పూర్తి చేయాలన్నారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు, అలంకరణ, పరిశుభ్రత సానిటేషన్, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, హెల్ప్‌డెస్క్ సెంటర్లు, మెడికల్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సౌండ్‌సిస్టమ్ వేదిక పార్కింగ్, విషయసూచిక బోర్డులు తదితర పనులకు ప్రత్యేక అధికారులను నియమించినందున అధికారులు అందరి సమన్వయంతో పర్యటన, ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వల్మిడి, పాలకర్తిలలో పార్కింగ్, హెలిప్యాడ్, కార్యక్రమాలు జరుగు ప్రదేశాలు, జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. సమావేశంలో ఘన్‌పూర్ ఆర్డీవో రామ్మూర్తి, డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, జడ్పీసీఈవో అనిల్‌కుమార్, డీఎం హెచ్ ప్రశాంత్, డీపీవో వినోద్‌కుమార్, ఎఫ్పీసీ వైస్‌చైర్మన్ వేణుగోపాల్, సీపీవో ఇస్మాయిల్, ఈఈ పీఆర్ చంద్రశేఖర్, ఈఆర్ అండ్ బి హుస్సేన్, డీఎస్‌వో రోజారాణి, పాలకుర్తి ఆలయ ఈవో లక్ష్మీప్రసన్న, అన్నివిభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదల ఆరోగ్యానికి అండగా సీఎం సహాయ నిధి

### ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు

**కొడకండ్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో వార్త పాత్రికేయుడు మెరుగు సోమేశ్వర్ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల చెక్కును ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాలకు అండగా నిలుస్తూ నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. లబ్ధిదారుడు మాట్లాడుతూ తనకు సహకరించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి దయాకర్‌రావు, ఆరోగ్యప్రధాత ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మండలంలోని ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.






## కొనసాగుతున్న రోడ్డు వెడల్పు పనులు

**ఆర్ అండ్ బి రూల్స్‌కు నీళ్ళొదిలిన అధికారులు**

**ఇండ్లు పోయిన వారికి నష్టపరిహారం అందనుందా**

**మధ్యలవాగు పై ఉన్న బ్రిడ్జి మరమ్మతుకు ఆదరణ కరువు**

**ఆందోళనలో మండల గ్రామాల ప్రజలు, రైతులు**

**వేలేరు ఆగస్టు 28 ప్రభాతవార్త**

రోడ్డు వెడల్పు పనులతో హుషారుగా సాగుతున్న పనులుచూసే వారికి బాగానే ఉన్న రోడ్డు వెడల్పు నిమిత్తం కూల్చివేతకు గురవుతున్న పరిస్థితిలో భాధితుల్లో ఆందోళన మొదలైన విషయం తెలిసిందే. అలా ఉంటే మూలిగే నక్క పై తాటిపండు చందంగా దిన దినానికి మధ్యలవాగు పరిస్థితి ఆలాగే ఉందని దానిని పట్టించుకునే నాధుడు లేదని ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్లితే వేలేరు మండల ఏర్పాటుతో ఎంతో కృషి చేసి 14 గ్రామాలతో వేలేరును మండలంగా అవతరింపజేసిన రాష్ట్ర రైతుబంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఇటీవల నిర్వహించిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐటీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా సెంట్రల్ లైటింగ్ తో రోడ్డు విస్తరణ పనులు శంకుస్థాపన చేసారు. రోడ్డు విస్తరణలలో భాగంగా ఇరువైపులా కొన్ని ఇండ్లు కూల్చేస్తున్న పరిస్థితితో ఇండ్లు పోయే వారికి నష్ట పరిహారం ఎట్లా వారికి ఎప్పుడు ఏ రూపంలో న్యాయం చేస్తారు అసలు వారికి నష్టపరిహారం వస్తుందా రాదా అనే సందేహం వారిలో కొనసాగుతుంది ఆర్ అండ్ బి నియమాలు ఎలావున్నాయో అవి తెలియక ఎవర్ని అడగాలో అర్ధంకాక రోడ్డు వెడల్పులో కూల్చివేతకు గురవుతున్న ఇంటి యాజమానులు ఆందోళన చెందుతున్నారు. ఆర్ అండ్ బి రూల్స్ పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఉంది. అదేవిధంగా గ్రామ ప్రారంభంలో ఎదురయ్యే మద్దిలవాగు పరిస్థితి మాత్రం అగమ్యగోచరంగా మారింది. అతిగా వర్షపాతం నమోదైతే పైనుండి వచ్చే వరద తాకిడికి కల్వర్టు పైనుండి వాగు సాగుతుంది రహదారి కాస్త జలదిగ్బంధమై రాకపోకలకు ఆటంకం కలగుతుంది. ఇప్పటికే పలుమార్లు రోడ్డును అతుకుల బొంతగా మార్చిన దుస్థితి ఉండగా మరోసారి పైపూతగా రోడ్డు విస్తరణ పనులు జరగడం మండల ప్రజలను చింతింపచేస్తుంది. నూతన బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందనే ఆలోచన కాస్త అడుగంటిపోయింది. రోడ్డు విస్తరణ పనులో మద్దెలవాగు పుట్టుమచ్చగా మారిందని రైతులు ఆవేదన చెందుతూ ఇప్పటికైనా నాయకులు, అధికారులు తక్షణమే స్పందించి నూతనంగా బ్రిడ్జి నిర్మించే విధంగా ఏర్పాట్లు చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.





## ఏ గ్రామంలో చూసినా అభివృద్ధి శూన్యం

**పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్**



**నడికూడ, ప్రభతవార్త:**

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఏ గ్రామంలో చూసినా అభివృద్ది కనపడడం లేదని ధర్మసమాజ్ పార్టీ పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్ అన్నారు. మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మిషన్ భగీరథ నీరు రాక ఇబ్బందులు పడుతున్నారు. అంతే కాకుండా గ్రామంలో ఎటూ చూసినా కాలువల్లో మురుగు నీరు చేరి ఉంది. ప్రజలు రోగాల భారిన పడుతున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారని అన్నారు. కంఠాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టక వర్షాకాలం రాకపోకలు బందు అయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి చలనం లేకుండా పాలనా సాగిస్తున్నారని అన్నారు. ఏ గ్రామంలో సమస్యలే తప్ప అభివృద్ధి కనపడడం లేదన్నారు. అగ్రకుల పార్టీలను అంతం చేయడానికి బీసి, ఎస్సీ, ఎస్టీ ప్రజలు ధర్మసమాజ్ పార్టీ వెంటే నడుస్తున్నారని కంఠాత్మకూర్ గ్రామ ప్రజలు రాబోయే ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాని ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో పాదయాత్ర ఇంచార్జ్ చుక్క రత్నాకర్. ఇల్లా రాష్ట్ర నాయకులు రాజు పూలమాల, నాయకులు గోల్కొండ రాజేష్, నరేష్, నియోజక వర్గ నాయకులు మంతెపూరి తిరుపతి, బుస్స తిరుపతి, కన్నయ్య, ప్రదీప్, సుమంత్, ప్రశాంత్, రామ్‌చరణ్ తిదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌టిఆర్ వందరూపాయల స్మారక నాణెం కీర్తిని పెంచింది

**భారత రాష్ట్రపతి ముర్ముకు వెలువెత్తిన అబినందనలు**

**వరంగల్ తూర్పులో ఫెక్సీలు ఏర్పాటు టిడిపి శ్రేణులు**

**టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్**




**వరంగల్ ఆగష్టు 28 ప్రభాతవార్త:**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా విప్లవం సృష్టించిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరుమీద శతజయంతి సంధర్భంగా వంద రూపాయల స్మారక నాణేన్ని విడుదల చేయడం తెలుగు ప్రజలకు మరింత గౌరవాన్ని కీర్తిని పెంచిందని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్వర్గీయ ఎన్టీఆర్ వంద రూపాయల నాణెంను విడుదల చేసిన సంధర్భంగా వరంగల్ తూర్పునియోజక వర్గం టిడిపి ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి ముర్ముకు ప్రత్యేక ఫ్లెక్సీని ఏర్పాటు చేసి స్వీట్లు పంచి సంభరాలు నిర్వహించారు. అనంతరం టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ మాట్లాడుతూ దేశంలోని తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహనీయుడు యుగపురుషుడు తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలలా వ్యాపింప చేసిన రాజకీయ విప్లవ కారకునికి దక్కిన గౌరవం అన్నారు. ప్రజలే దేవుళ్లు సమాజమే దేవాలయం అనే సిద్దాంతంతో తెలుగు ప్రజలు ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ఘనత శ్రీ నందమూరి రామారావుకే దక్కుతుందని అన్నారు. ఎన్‌టిఆర్ పేరుమీద వంద రూపాయల నాణెంను ముద్రించి ఆయన కీర్తిని పెంచిన కేంద్ర ప్రభుత్వంకు భారత రాష్ట్రపతి ముర్ముకు టిడిపి శ్రేణుల తరుపున ఎన్‌టిఆర్ అభిమానుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కాసుల సురేష్, అచ్చ లక్ష్మీనారాయణ, కత్తి చందర్, వలపదాసు రాజశేఖర్ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

## ఆటోడ్రైవర్ ను సత్కరించిన పోలీస్ కమిషనర్



**వరంగల్ క్రైం ఆగస్టు 28 ప్రభాతవార్త**

ఆటోలో మరిచిపోయిన బంగారు అభరణాల బ్యాగును నిజాయితీగా బాధిత మహిళకు అప్పగించిన ఆటో డ్రైవర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్ సోమవారం ఘనంగా సత్కరించి నగదు రివార్డును అందజేసారు. రెండురోజుల క్రితం కాశిబుగ్గ ప్రాంతానికి చెందిన మహిళ బంగారు అభరణాలు వున్న బ్యాగును ఆటో దిగే క్రమంలో ఆటోలో మరిచిపోడంతో బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుతో అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు ముందస్తుగానే నగరంలో ఆటో డ్రైవర్లకు సమాచారం ఇచ్చారు. కొద్ది సేపటికి బాధిత మహిళ మరిచిపోయిన బ్యాగును తన ఆటోలో గుర్తించిన ఆటోడ్రైవర్ ఫయిముద్దీన్ వెంటనే పోలీసులతో పాటు ఆటో యూనియన్ సభ్యులకు సమాచారం ఇచ్చి బంగారు అభరణాల బ్యాగును పోలీసులకు అందజేసారు, బంగారు నగలు ఆటోలో మరిచిపోయిన విషయాన్ని తెలుసుకోని వేగంగా ట్రాఫిక్ అధికారులను అప్రమత్తం చేసిన రవితో పాటు, బాధిత మహిళకు బ్యాగు అప్పగించడంలో సహకరించిన ఇంతేజార్ గంజ్ కానిస్టేబుల్ కరీముద్దీన్ ను సైతం వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమములో ట్రాఫిక్ ఏసిపి భోజరాజు, వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న పాల్గొన్నారు.

## ఓట్ల కోసం సీటు కోసమే రాజకీయాలు చేయను

**పేదరిక నిర్మూలన అభివృద్దే మా లక్ష్యం**

**పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

**ప్రభావార్త- పోచమ్మమైదాన్:**

వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని సీఎం కేసిఆర్ ఆశీర్వాదంతో సుమారు 4వేల కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పేర్కొన్నారు. సోమవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో భాగంగా 32వ డివిజన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపనకు వెళ్లిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు డివిజన్ లలోని ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని 32వ డివిజన్‌లో కార్పొరేటర్ పల్లం పద్మ రవి ఆధ్వర్యంలో 2 కోట్ల 95లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిధులు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే 32వ డివిజన్‌లోని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని ఓట్లు, సీట్ల కోసమే రాజకీయాలు చేయనని ప్రజల అభ్యున్నతి, నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకే నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం న్యాక్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన వారికి కుట్టుమిషన్ల పంపిణీ చేశారు. అనంతరం ప్రముఖ పత్రిక విలేఖరి వల్లపు భాగ్యరాజ్ పెరుకవాడలో నూతనంగా ఏర్పాటు చేసిన టెంట్ హౌజ్‌ను ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నరేందర్ హాజరై వ్యాపారాన్ని ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముష్కమల్ల అరుణసుధాకర్, పల్లం పద్మ రవి, కూడా డైరెక్టర్ మోడెం ప్రవీణ్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు పొగాకు సందీప్, డివిజన్ అధ్యక్షులు మిరిపెల్లి వినయ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# కడియం శ్రీహరి గుంటనక్కలాంటి వాడు

**- కడియంకు రాజకీయ సమాధి కట్టాలి**

**-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ**

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో మాదిగల అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని మా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోకవర్గస్థాయి మాదిగల అస్తిత్వం, ఆత్మగౌరవ సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా స్థానిక బస్టాండ్ వద్దనుంచి మా గార్డెన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రసాధనలో అగ్రభాగాన నిలబడ్డది మాదిగలన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షచేసే సమయంలో కేసీఆర్‌కు మద్దతు ఇచ్చింది మాదిగలని తెలిపారు. ఏపార్టీలు మద్దతు ఇవ్వని సమయంలో ఉమ్మడి వరంగల్ జిల్లానుంచి ఎమ్మార్పీఎస్ ద్వారా తాను మద్దతు తెలుపడం జరిగిందన్నారు. తన సూచన మేరకు



కేసీఆర్ తిరిగి దీక్ష ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ ఉద్యమం కొరకు ఎమ్మెల్యే రాజయ్య, సర్వే సత్యనారాయణ, మంద జగన్నాథం, స్పీకర్ మీరాకుమారి రాజీనామాలు చేయడం జరిగిందన్నారు. జనాభాపరంగా అధికంగా ఉన్నది మాదిగలని, తెలంగాణ ప్రభుత్వంలో ఒక్క మాదిగ మంత్రి లేదని పేర్కొన్నారు. తాటికొండ రాజయ్యను తాత్కాలిక ఉపముఖ్యమంత్రి చేసిన కేసీఆర్ అనతి కాలంలో కారణం లేకుండా ఆ పదవి నుంచి తొలగించాడని విమర్శించారు. ఒక్కశాతం లేని వెలమలకు నాలుగు మంత్రి పదవులు ఉన్నాయని ధ్వజమెతానతరు. ఏడుగురు రెడ్లకు మంత్రి పదవులు ఇచ్చారని, అన్నిశాఖలలో మాలలకు ఇచ్చిన ప్రాధాన్యత మాదిగలకు ఇవ్వలేదని మండిపడ్డారు. పార్టీలకు అతీతంగా సంఘాలకు అతీతంగా అస్తిత్వం పోరాటంలో మాదిగలు పెద్దఎత్తున పాల్గొనాలని కోరారు. రాజయ్యను డిప్యూటీ సీఎంగా బర్తరఫ్ చేయడంతోపాటు ఇప్పుడు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని, అందుకు కారణం శ్రీహరి అని ఆరోపించారు. అందుకే గుంటనక్కలాంటి వాడు కడియం శ్రీహరి అని, రాజన్నను డిప్యూటీ సీఎం పదవినుంచి తొలగిస్తే కడియం శ్రీహరి ఆ పదవిని తీసుకోవడం జరిగిందని అందుకు కడియం కుట్ర చేశాడని ఆరోపించారు. గుంటనక్కలా నమ్ముకుంటే దొలర పాతర్లను బొందపెడతామని హెచ్చరించారు. రానున్న రోజులలో కడియం శ్రీహరికి రాజకీయ సమాధి కట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేశ్, రాష్ట్ర నాయకులు బొజ్జపల్లి సుభాష్, మాజీ జడ్పీటీసీ గుర్రం యాదగిరి, రాగళ్ల ఉపేందర్, బొడ్డు దయాకర్, కొయ్యడ మల్లేశ్, బొట్ల మహేష్, నలిమెల నాగరాజు, చాడ ఏలియా, గోవింద్ ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



## ఇన్నాకార్ట్‌లో మూడులక్షల నగదు చోరీ

*జనగామ, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



జనగామ జిల్లాకేంద్రంలోని ఆన్‌లైన్ కొరియర్ కేంద్రం ఇన్నాకార్ట్‌లో దొంగలు హల్‌చల్ చేసిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జనగామ -సూర్యాపేట రోడ్డులోని జిల్లా కలెక్టరేట్‌కు యాభై అడుగుల దూరంలో ఉన్న ఇన్నాకార్ట్‌లో గుర్తుతెలియని వ్యక్తులు షట్టర్ ధ్వంసం చేసి అందులోని లాకర్‌తోపాటు సీసీకెమెరాల హార్డ్‌డిస్క్‌ను దొంగిలించారు. చోరికి గురైన లాకర్‌లో సుమారుగా మూడులక్షల అరవై వేల నగదు ఉన్నట్లు కార్ట్ నిర్వాహకులు వంశీ తెలిపారు. ఇదిలా ఉండగా సోమవారం ఉదయం కార్ట్‌లో లాకర్ కనిపించకపోవడంతో వంశీ వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సంబంధించిన డీవీఆర్, అలారం కట్‌చేసిన దంగలు రహస్య సీసీకెమెరాలో ఉన్న చిప్‌ను స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఈఘటనపై పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తామని జనగామ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ అరుణ్‌ఖుమార్ తెలిపారు.

## జనగామ టికెట్ ముత్తిరెడ్డికి లేకపోతే పోచంపల్లికి ఇవ్వాలని యువత తీర్మానం

*జనగామ టౌన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



జనగామ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇస్తే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి లేకపోతే పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డికి ఇవ్వాలని యువత సోమవారం తీర్మానం చేసినట్లు టీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు వంగ ప్రణీత్‌రెడ్డి తెలిపారు. గత మూడురోజుల క్రితం అందరికి ఈవిషయం చెప్పడం జరిగిందని, సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఈవిషయమై విన్నపం చేయడం జరిగిందని, అన్నారు. రాబోయే రోజులు జనగామ పట్టణ అభివృద్ధి కావచ్చని, విద్యాభివృద్ధి, లేకపోతే జనగామలో ఉన్నటువంటి నాయకులు అభివృద్ధి కావచ్చునని, ఏమీ కావాలన్నా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేయగలుగుతారని అన్నారు. వీరిని కాదని వేరేవారికి టికెట్ ఇస్తే ఓడిపోవడం తథ్యం అని ప్రణీత్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో శ్రావణ్, లక్ష్మణ్, శ్రావణి పాల్గొన్నారు.

## గ్రామదేవతల పరిరక్షణ అందరి బాధ్యత

**బేజాడి బీరప్ప**

*బచ్చన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:*

తెలంగాణలోని ప్రతీ పల్లెలో సామాజిక సంస్కృతిక పునర్జీవానికి నిదర్శనం గ్రామదేవతలు అని జనగామ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు బేజాడి బీరప్ప అన్నారు. సోమవారం మండలంలోని చిన్నరామ్‌చర్ల గ్రామంలో నల్లపోచమ్మ, ఎర్రపోచమ్మ, ముత్యాలమ్మ, గ్రామదేవతల గుడి నిర్మాణానికి తనవంతు సహాయంగా రూ. 22,222 లను అభివృద్ధికి గాను సహాయం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలు సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలతో కళకళలాడాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సద్దిసోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేకపూజలు

*కొడకండ్ల, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



మండలకేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఆరోగ్యశ్రీ చైర్మన్ డాక్టర్ ఎన్.సుధాకర్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి, పండితులు సిద్ధాంతి గౌతమ్ శర్మ డాక్టర్ సుధాకర్‌రావును ఆశీర్వదించి సత్కరించారు. ఈసందర్భంగా అమ్మవారి ఆలయంతో తనకు ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తు చేశారు. మండలకేంద్రానికి ఆరోగ్యశ్రీ ట్రస్టు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా మండలకేంద్రానికి విచ్చేసిన సందర్భంగా ఆయనకు పార్టీ మండల అధ్యక్షుడు సిందె రామోజీ ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా స్వాగతంపలికి సన్మానించి శుభాకాంక్షలు తెలిఆపరు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ట్రస్టు చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన సీఎం కేసీఆర్, ఆరోగ్యశాఖమంత్రి హరీష్‌రావులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో మంత్రి దయాకర్‌రావును అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ జ్యోతి రవీంద్రనాయక్, రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్ అందె యాకయ్య, మాజీ జీసీసీ చైర్మన్ గాంధీనాయక్, జడ్పీటీసీ కెలోతు సత్తెమ్మ, భిక్షపతి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పసునూరి మధుసూదన్, మార్కెట్ కమిటీ చైర్మన్ పేరం రాము, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకే డబుల్ బెడ్రూంలు కేటాయించాలి

*తరిగొప్పుల, ఆగస్టు 28, ప్రభాతవార్త:*

రెండుపడక గదుల కేటాయింపు విషయంలో అవకతవకలు జరుగుతున్నాయని, మండల కాంగ్రెస్ పార్టీ, అక్కరాజుపల్లి గ్రామస్తుల ఆద్వర్యంలో డిప్యూటీ తహీసల్దార్ హరిప్రసాద్‌కు వినతిపత్రం సోమవారం అందచేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ మాట్లాడుతూ అక్కరాజుపల్లి గ్రామంలో నిర్మించిన 32పడక గదులకు గాను 150మంది దరాఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. ఇట్టి లబ్ధిదారుల ఎంపికలు గతంలో గ్రామసభ నిర్వహించిన సందర్భంగా అనర్హులను ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన వారిని ఎంపికలు జరగడతో గొడవలు జరిగాయని, అప్పటి ఎమ్మార్వో అర్హులకే డబుల్ బెడ్‌రూం అందచేస్తామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు శాంతించారని, కొందరు అధికార పార్టీకి సంబంధించిన నేతలు ఎంపిక విషంలో అవకతకవలకు పాల్పడుతున్నారని, ఇకనైనా గ్రామంలో విచారణ చేపట్టి నిజమైన అర్హులను గుర్తించి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు సంపత్‌నాయక్, బృంగి శివకుమార్, పలుచని రమేష్, గోరంతల వీరన్న, శ్రావణ్‌కుమార్, ఉమేష్ పాల్గొన్నారు.

## సమ్మె నోటీజు ఇచ్చిన సమగ్ర శిక్ష ఉద్యోగులు

*స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



డివిజన్ కేంద్రంలోని విద్యా సమగ్ర శిక్షణ కాంట్రాక్టు ఉద్యోగులు తమను క్రమబద్ధీకరించాలని డిమాండ్‌చేస్తూ నోడల్ అధికారి అజామోహినుద్దీన్‌కు సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మినిమం టైం స్కేలు ఇవ్వాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ఆందోళన బాట చేపట్టామని తెలిపారు. విద్యాశాక సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కంప్యూటర్ పారేటర్లు, మండల ఎంఐఎస్‌లు, మెసింజర్‌లు పార్ట్‌టంని పేర్కొన్నారు. రమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, గత 15సంవత్సరాలుగా విద్యాశాఖకు ఎనలేని సేవలు అందిస్తున్న తమకు మాత్రం కనీస ఉద్యోఘ భద్రత, ప్రమాద బీమా సౌకర్యం కల్పించలేదని వాపోయారు. ఇప్పటికే తమకు కనీస వేతన స్కేలు అమలు చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల సమగ్ర శిక్ష ఉద్యోగులు గోరెంట్ల యాదగిరి, వెంకటేశ్వర్లు, దిలీప్, రమేష్; లవణ్‌కుమార్, జ్యోతి, సునిత, రామ్‌గోపాల్, ఉమా ఈతి, శ్రీలత, రవీందర్, భాగ్యలక్ష్మి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

## కరాటేలో పథకాలు సాధించిన మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు

*పాలకుర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



జపాన్ కరాటే షోటో ఫెడరేషన్ మాస్టర్ ఎంఎస్ పాషా ఆధ్వర్యంలో ఆదివారం సిద్దపేటలోని ఆర్ఎస్ మెట్రో గార్డెన్‌లో జెకెఎన్. షోటోకాన్ కరాటే తెలంగాణ రెండవ రాష్ట్రస్థాయి కరాటే చాంపియన్‌షిప్ పోటీలలో న్యూస్టార్ కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్ పాలకురినత బ్రాంచ్‌కి చెందిన విద్యార్థిని విద్యార్థులు మెడల్స్ సాధించారని న్యూస్టు స్టార్ట్ కుంగ్‌ఫూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాస్టర్ జి.దేవేందర్ తెలిపారు. గెలుపొందిన వారిలో బాలుర కటాస్ బ్రౌన్ బెల్ట్ విభాగంలో ఈ రాకేష్(గోల్డ్), బ్లూబెల్ట్ విభాగంలో జి.రిషికుమార్(గోల్డ్, ఆరెంజ్ బెల్ట్ విభాగంలో జి.సిద్దార్థ్(సిల్వర్), జి.అర్జున్(బ్రౌంజ్), ఎల్లో బెల్ట్ విభాగలో వి.సాత్విక్(గోల్డ్), జి.అర్జున్(బ్రాంజ్), వైట్ బెల్ట్ విభాగంలో జి.ప్రభంజన్‌కుమార్ (బ్రౌంజ్), బాలికల విభాగంలో ఎల్లో బెల్ట్ విభాగంలో కె.హన్విశ్రీ(బ్రాంజ్) మెడల్స్ సాధించారని ఆయన చెప్పారు. పథకాలు సాధించిన విద్యార్థులను గ్రౌండ్ మాస్టర్ ఎండి.సలీంపాషా అభినందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, మాస్టరన కర్ణాకర్, శోభారాణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ సబ్సిడీ పథకాలపై అవగాహన

*తరిగొప్పుల, ఆగస్టు 28, ప్రభాతవార్త:*
లోడీ సాంఘీక సేవాసంస్థ ఆధ్వర్యంలో డైరెక్టర్ ఇన్నారెడ్డి ఆదేశానుసారం తరిగొప్పుల మండలపరిధిలోని బొంతగట్టు నాగారం క్లస్టర్‌లో రైతులకు ప్రభుత్వ పథకాలపై సోమవారం రోజున అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ బాలశౌరి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ వ్యవసాయ శాఖ నుంచి అనేకమైన సబ్సిడీ పరికరాలు ట్రాక్టర్, రోటవేటర్, కల్టివేటర్ అందిస్తుందని, అలాగే చిరుధాన్యాలు, ఉద్యానవన శాఖ నుంచి పండ్ల తోటల పెంపకం, పామాయిల్ వంటివి సబ్సిడీపై అందిస్తుందని, అంతేకాకుండా ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, ఆసరా, వికలాంగుల పెన్షన్లు, రైతు బీమా,



రైతుబంధు లాంటి అనేక ప్రభుత్వ పథకాలను రైతులు వినియోగించుకోవాలని తెలియచేశారు. సంస్థ మండల ఫీల్డ్ కోఆర్డినేటర్ కోడం సత్యనారాయణ, ఫీల్డ్ స్టాపు కనకం రవీందర్, భూక్య బిచ్చ, తిరుమల, రమేష్, రైతులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

*దేవరుప్పుల, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని టీపీసీసీ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ యర్రంరెడ్డి తిరుపతిరెడినడ కార్యకర్తల ముఖ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా తిరుపతిరెడ్డ మాట్లాడుతూ జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎమ్మెలేయ అభ్యర్థిగా ప్రకటిస్తే పాలకుర్తి ప్రజలకు అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తా అని, తెలంగాణ రైతాంగ పోరాటం మొదలు నేటి వరకు మా కుటుంబం ప్రజా సమస్యలకే పోరాడుతుందన్నారు. అమెరికాలో సైంటిస్టుగా పనిచేసిన తాను మాతృదేశం రుణం తీర్చుకోవాలనే లక్ష్యంతో పాలకుర్తి నుంచి పోటీ చేయాలని అధిష్టానానికి దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. పాలకుర్తి నుంచి ఐదుగురు దరఖాస్తు చేసుకున్నారని అధిష్టానం ఎవరికి అవకాశం ఇచ్చినా సమిష్టిగా పార్టీ గెలుపుకు కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్‌నాయకులు సురేష్‌బాబు, శ్రీపాల్, అలలం ప్రదీప్‌రెడ్డి, యాకయ్య, దామోదర్‌రెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

## కోటగుళ్లలో సూపరిండెంట్ నవీన్ కుమార్ ప్రత్యేక పూజలు

*గణపురం, ఆగష్టు 28, ప్రభాతవార్త*
మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ సోమవారం పర్వదినం సందర్భంగా భూపాలపల్లి 100పడకల ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ ప్రాంగణంలోని గోమాతలకు పండ్లను అందజేశారు. అనంతరం అర్చకులు ముసునూరు నరేష్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేయగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలతో ఆయనను ఘనంగా సన్మానించారు.



## ప్రజలతో పోలీసులు ప్రేమతో మెదలాలి

**-జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్**

*మహాముత్తారం, ఆగష్టు 28, ప్రభాతవార్త*
ప్రజలతో పోలీసులు ప్రేమతో మెదలాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. సోమవారం ఎస్పీ మహాముత్తారం(అడవిముత్తారం) పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. మండల పరిధిజ గురించి మండల విశేషాలను, భౌగోళిక స్వరూపాన్ని గురించి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో సిబ్బందితో సంభాషించి వారి యొక్క బాగోగులను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాకుండా ప్రజలతో పోలీసులు ప్రేమతో మెలగాలని, వారియొక్క బాధలను తెలుసుకొని మానవతా ధృక్పథంతో వారి సమస్యలను పరిష్కరించుటకు తమ వంతుగా కృషి చేయాలని చెప్పారు. ఈకార్యక్రమంలో కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, మహాముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకరి దాసరి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు ఆఫీసర్‌కు ఘన సన్మానం

*గణపురం, ఆగష్టు 28, ప్రభాతవార్త*



మండలంలోని బసవరాజుపల్లి శివారులోని కేటీకే ఓసి త్రీ ప్రాజెక్టు ఆఫీసర్ రాజేశేఖర్ బదిలీపై కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్లా ట్రాన్స్పర్ అమిన సందర్భంగా వారిని గని ఆవరణలో సోమవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అండర్ మేనేజర్ రవి, ఏరియా వైస్ ప్రసిడెంట్ బడితల సమ్మయ్య, రఘోత్తంరెడ్డి, విజయేందర్, యూసుఫ్, హలీం, సదయ్య, రామచందర్, జగత్‌రావు, మురలీకృష్ణ, శంకర్, చేరాల వెంకటస్వామి, కృష్ణారెడ్డి, కృష్ణమూర్తి, సుధాకర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవార పూజలు

*గణపురం, ఆగష్టు 28, ప్రభాతవార్త*
గణపురం మండలకేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ సోమవార పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం సందర్భంగా స్వామివారికి పటుటన వస్త్రాలను పూజ సామాగ్రిని వెలుతుర్లపల్లి గ్రామానికి చెందిన కోదాటి రోషిణి–శశి దంపతులు, దుంపిల్లపల్లి గ్రామానికి చెందిన పెరుమాండ్ల లావణ్య–సదా విజయకుమార్ దంపతులు అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులు అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను అందజేసి ఆశీర్వచనలు చేశారు.

**పాలకుర్తి వార్త**

## టెట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

*పాలకుర్తి, ఆగస్టు 28, ప్రభాతవార్త:*



టెట్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాల విద్యార్థులకు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలైన నిరుద్యోగ యువతకు అండగా ఉండేందుకు టెట్ మెటీరియల్ పంపిణీ చేస్తున్నట్లు ఆమె చెప్పారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేస్తుందని అన్నారు. ఈ స్టడీ మెటీరియల్‌ను వినియోగించుకుని ఉద్యోగాలు సంపాదించాలని ఆమె చెప్పారు. నిరుద్యోగులు యువత అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, కృష్ణమూర్తి, జలగం కుమార్, మహేందర్, హరీష్, భాస్కర్, మల్లారెడ్డి, పెంటయ్య, రఘు, ప్రభాకర్, ఎల్లయ్య, చంద్రయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ చేసిన ఏల సోమసుందర్



*దేవరుప్పుల, ఆగస్టు 28, ప్రభాతవార్త:*
పేద నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతనిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న దేవరుప్పుల మండలకేంద్రానికిచెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ముఖ్యనాయకులు ఏల సోమసుందర్ సోమవారం మంత్రి దయాకర్‌రావు ఆదేశానుసారం మండలకేంద్రంలోని కొత్తవాడకు చెందిన ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 32మంది విద్యార్థులకు షూస్, సాక్స్‌లను అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నతస్థానాలకు ఎదిగి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు సోమసుందర్‌ను శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉసర్పంచ్ తోటకూరి దశరథ, మండల రైతు కోఆరినడనేటర్ ఈదునూరి నరసింహారెడ్డ నాయకులు తోటకూరి కిష్టయ్య, రామ్‌చందర్, పాఠశాల హెచ్ఎం, సోమసుందర్ కుమారుడు కార్తికేయ, కుమార్తె శరణ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం

భూపాలపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను ప్రోత్సహిస్తూ వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్న నాయకుడు సీఎం కేసిఆర్ అని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బీసీ కుల వృత్తులకు అందిస్తున్న బీసీ బందు పథకం, మైనార్టీ సోదరులకు మైనార్టీ బందు పథకం చెక్‌లను పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణిలతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 241 మంది బీసీ బందు, 120 మందికి మైనార్టీ బందు పథకం చెక్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ మరుగున పడుతున్న కుల వృత్తులను ప్రోత్సహించాలనే గొప్ప సంకల్పంతో సీఎం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ బీసీ బందు పథకంను ప్రవేశపెట్టడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రతి నెల 300 మందికి బీసీ బందు చెక్‌లను పంపిణీ చేయటం జరుగుతుందని అన్నారు. వెనకబడిన తరగతుల్లో మైనార్టీ ముస్లీం సోదరులు ఉన్నారని వారిని గుర్తించి వారిని ప్రోత్సహించటం కోసం ఈ కార్యక్రమంను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. దళిత బందు ద్వారా దళిత జీవితాల్లో వెలుగులను నింపిన సీఎం అదే బాటలో బీసీలకు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటాలు

భూపాలపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త



విద్యుత్ అమరవీరుల స్పూర్తితో విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఎం పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. జిల్లా కార్యాలయంలో సోమవారం విద్యుత్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిలు మాట్లాడుతూ 2000 సంవత్సరం ఆగస్టు 28న బషీర్‌బాగ్‌లో అనాటి సీఎం చంద్రబాబునాయుడు పరిపాలనలో ఏపీఎస్ ఈబీనీ మూడు ముక్కలు చేయొద్దని పేదలపై భారం మోపారన్నారు. ప్రపంచ బ్యాంకు జీతగాడు చంద్రబాబు మోసగాడని సీపీఎం పార్టీతో పాటు ఇతర వామ పక్షాలతో కలసి సమరశీల పోరాటాలు నిర్వహించామన్నారు. కేంద్రంలోని మోడి ప్రభుత్వం ప్రపంచ బ్యాంకుకు ఊడిగం చేయటం కోసం రైతు వ్యతిరేక చట్టాలను తీసుకురావటం జరిగిందని, 49 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా మార్చటం జరిగిందని అన్నారు. దళిత గిరిజనుల హక్కులను కాపాడటం కోసం సెప్టెంబర్ 1 నుండి 7 వరకు జిల్లాలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, శేఖర్, కోమల, అశోక్, రమేష్, రజిత, పోచమ్మ, భారతక్క తదితరులు పాల్గొన్నారు.

## ఏరియర్స్‌ను వెంటనే చెల్లించాలి

కోల్‌బెల్ట్, ఆగస్టు28, ప్రభాతవార్త

వేజ్‌బోర్డు పరిష్కారం జరిగి నాలుగు మాసాలు గడచినా సింగరేణి కార్మికులకు ఏరియర్స్ చెల్లించటం లేదని, తక్షణమే ఏరియర్స్ చెల్లించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. పట్టణంలోని ఐఎన్‌టియుసి బ్రాంచీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ వేజ్‌బోర్డు ఒప్పందం జరిగి నాలుగు మాసాలు గడవగా కోలిండియా యాజమాన్యం ఏరియర్స్ చెల్లించాలని ఆదేశాలు జారీ చేసినా నేటి వరకు సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయటం లేదని ఆరోపించారు. సింగరేణి సంస్థను కాపాడుకోవటం కోసం కార్మికులు ఎంతో శ్రమకు ఓర్చి లాభాల బాటలో తీసుకువస్తుండగా యాజమాన్యం మాత్రం కార్మికులకు సంబందించిన ఏరియర్స్‌ను చెల్లించటంలో జాప్యం చేయటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు త్వరలో జరగనుండగా 15 రోజుల ముందు ఏరియర్స్‌ను విడుదల చేసి కార్మికుల ఓట్లను దండుకోవాలని సీఎం కేసిఆర్ ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా సింగరేణి సంస్థ ఆర్జించిన లాభాల్లో 35 శాతం కార్మికులకు వాటాను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు అండెం రఘుపతిరెడ్డి, బండి శ్రీనివాస్, సిహెచ్ లక్ష్మినారాయణ, వేణుగోపాల్, రాజేష్, దుర్గం తిరుపతి, సజ్జనపు అశోక్, బండి వెంకటేష్ పాల్గొన్నారు.



## ఏఐటియుసి ప్రధాన కార్యదర్శికి ఘనసన్మానం

కోల్‌బెల్ట్, ఆగస్టు28, ప్రభాతవార్త



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా కొరిమి రాజ్‌కుమార్ ఎన్నిక కాగా భూపాలపల్లి సెక్రటేరియల్ స్టాఫ్ ఉద్యోగులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జనరల్ సెక్రటరీ బోగ రమేష్ మాట్లాడుతూ కొరిమి రాజ్‌కుమార్‌కు ఏఐటియుసి ప్రధాన కార్యదర్శిగా అరుదైన గౌరవం లభించిందని, రాజ్‌కుమార్ 13 సంవత్సరాలుగా కార్మికులకు పలు పదవులలో కొనసాగుతూ సేవ చేయటం జరిగిందన్నారు. గుర్తించిన యూనియన్ పెద్ద బాధ్యతను అప్పగించిందని అన్నారు. అధ్యక్షులు చిప్పకుర్తి రమేష్, సిక్కా నాయకులు దసారపు సంజీవరావు, సొప్పరి రాంచందర్, కరీం తదితరులు పాల్గొన్నారు.

## మోకు దెబ్బ నర్సంపేట అధ్యక్షుడిగా గండి యాదగిరి గౌడ్ నియామకం

నర్సంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణ 16 వార్డ్‌కి చెందిన మాజీ వార్ట్ మెంబర్ గండి యాదగిరి గౌడ్‌ను నర్సంపేట పట్టణ మోకు దెబ్బ పట్టణ అధ్యక్షుడిగా నియమించినట్లు మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట పట్టణంలో మోకు దెబ్బ మండల కమిటీ సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మోకు దెబ్బ పని చేస్తుందని తెలిపారు. గతంలో సేవా సంస్థల్లో చురుగ్గా పనిచేస్తున్న యాదగిరి గౌడ్‌ను మోకు దెబ్బ పట్టణ అధ్యక్షుడుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. ఈ నియామకం 2 సంవత్సరాలు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్, దొంతి సంతోష్ గౌడ్, శీలం వీరన్న గౌడ్, మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెపిడెంట్ పంజాల వెంకట్ గౌడ్, జిల్లా ప్రచార కార్యదర్శులు జునురి నరేష్ గౌడ్, జిల్లా నాయకులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ మడత రాజు గౌడ్, గంప రామకృష్ణ గౌడ్, బైరి బాబు గౌడ్, గండి రాంబాబు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సోదర సోదరిమనుల ప్రేమకు చిహ్నాం రక్షాబంధన్

నెక్కొండ, ఆగస్టు 28, ప్రభాతవార్త



సోదర సోదరిమనుల ప్రేమకు చిహ్నాం రక్షాబంధన్ అని నర్సంపేట బ్రమ్మాకుమారి నిర్వహకులు కల్పన అన్నారు. సోమవారం నెక్కొండలో బ్రహ్మకుమారి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పలువురికి రాఖీలు కట్టారు. అలాగే నెక్కొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హతీరామ్ నాయక్, ఎస్సై షేక్ జాన్ పాషా, ఉపసర్పంచ్ వీరభద్రం, వార్డు సభ్యులకు రాఖీ కట్టి సోదర ప్రేమను చాటారు. సమాజంలో శాంతి స్థాపనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బానోతు లక్ష్మి, అల్లి యాదగిరి, చిరంజీవి, సుదర్శన్ రెడ్డి, రమణ, పద్మ, హేమలత, ఎల్లమ్మ, బ్రహ్మకుమారి వాణి, వేణు పాల్గొన్నారు.

## ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వేడుకలు

దుగ్గొండి, ఆగస్టు 28, ప్రభాతవార్త

తొలి బహుజన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలు దుగ్గొండి మండలంలోని మల్లంపల్లి గ్రామంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మోకుదెబ్బ మండల అధ్యక్షుడు తడుక కొమురయ్యగౌడ్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా మొకుదెబ్బ నర్సంపేట డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బూర హేమచందర్‌గౌడ్‌లు హాజరయ్యారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల క్రితమే మొఘల్ సామ్రాజ్యంపై బహుజన వాదులకు ఏకం చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ గొల్కొండ కోటను జయించి బహుజన జెండాను ఎగురవేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు గుండెబోయిన రామేష్‌గౌడ్, మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కక్కెర్ల రాజుగౌడ్, మండల కమిటీ నాయకులు కక్కెర్ల రాజు, కక్కెర్ల కుమారస్వామి, కక్కెర్ల సారంగం తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గంలో ఎమ్మెల్యేకు ఎదురుగాలి

## -సాలార్‌తండా పర్యటనలో అడ్డుకున్న తండావాసులు-మా తండాకు ఏం చేశారో చెప్పాలని నిలదీసిన మహిళలు

*మహబూబాబాద్, ఆగస్టు28, ప్రభాతవార్త*

మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ సోమవారం మున్సిపాలిటి పరిధిలోని సాలార్‌తండాలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడానికి వెళ్లినసమయంలో తండా వాసులు అడ్డుకున్నారు. మా తండాకు ఏం చేశావో చెప్పాలని నిలదీశారు. ఇన్నిరోజులు కనబడిని మేము ఎన్నికల సమయం వచ్చాకే కనబడుతున్నామని వారు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రభుత్వ పథకాలన్ని మీ అనుచరులకే వచ్చాయని సామాన్యులకు ఎవరికి రాలేదని వారు ఆరోపించారు. గతంలోనే అభివృద్ధి జరిగిందని మహబూబాబాద్ మున్సిపాలిటి అయ్యాక ఏ ఒక్క అభివృద్ధి





పనులు కూడా జరుగలేదని తీవ్రస్థాయిలో విమర్శించారు. మీ పక్కన తిరిగే వారే ఓట్లు వేస్తున్నారా మేము వేయట్లేదా అని మహిళలు ఘాటుగా విమర్శించారు. గత ఎన్నికల్లో ఓట్లువేసి గెలిపిస్తే గెలిచాక ఇప్పటివరకు మేము కనిపించలేదా అని తండావాసులు అంటున్నారు. మహిళలు పెద్దఎత్తున రోడ్డుమీదకు రావడంతో పోలీసులకు వారికి మద్య కొంత వాగ్వివాదం చోటుచేసుకుంది. పోలీసులను వెంట బెట్టుకుని గ్రామాల్లో తిరుగుతున్నారని అభివృద్ధి చేస్తే పోలీసులను ఎందుకు తీసుకరావాల్సి వస్తుందని వారు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అర్హులైన వారికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తండావాసులు ఒక్కసారిగా తిరుగబడడంతో ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పోలీసుల రక్షణలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులను శంకుస్థాపన చేసి తిరిగి వెళ్లిపోయారు.

# సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆపాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు28, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల్లో ఎమ్మెల్యేల జోక్యం ఆపాలని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బి.అజయ్‌సారధిరెడ్డి అన్నారు. సోమవారం జిల్లాకేంద్రంలోని సిపిఐ ఆధ్వర్యంలో ప్రజాసంక్షేమ సమరంపై స్థానిక కూరగాయాల మార్కెట్ నుండి ధర్నాచౌక్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ వార్డు సభలు బహిరంగంగా నిర్వహించి సంక్షేమ పథకాలకు



అర్హులను ఎంపిక చేయాలన్నారు. తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రేషన్‌కార్డులు కూడా మంజూరు చేయలేదని సంక్షేమ పథకాలకు రేషన్‌కార్డు లింక్ పెట్టడంతో కార్డుల్లేక ప్రజలు ధరఖాస్తు చేసుకోలేకపోయారని మండిపడ్డాడు. నూతన పెన్షన్‌లు రాకా వృద్దులు, వితంతువులు కార్యాలయాల చుట్టూతిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గృహలక్ష్మి పథకం పారదర్శకంగా నిర్వహించాలని, బిసి,మైనార్టీ రుణాలు అర్హులందరికి అందజేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, తండా సందీప్, నర్ర శ్రావణ్, లింగనాయక్, రమేష్, వేణు, యాకమ్మ, శంకర్, పద్మ, రాణి, జమున, వీరన్న, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# 59జీవో ప్రకారం ఉచితంగా ఇండ్ల హక్కుపత్రాలు ఇవ్వాలి

*మహబూబాబాద్, ఆగస్టు28, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 59జీవో ప్రకారం ప్రజలకు ఉచితంగా ఇండ్ల హక్కుపత్రాలు ఇవ్వాలని సేవాలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు సంబందిత వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీవో నెంబర్ 59పేదల నడ్డివిరుస్తుందన్నారు. జీవో పేరుతో అనేక ఏండ్లుగా ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న కటిక పేదవారి నుండి ఒక్కొకరికి రూ.13 నుండి 30లక్షల వరకు కట్టాలని అధికారులు నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



ఇప్పుడుంటున్న ఇళ్లు అమ్మి డబ్బు కడుదామన్నా అంత డబ్బురాదని పేదలను ఎందుకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రశ్నించాడు. దీన్ని సేవాలాల్‌సే తీవ్రంగా ఖండిస్తుందన్నారు. గవర్నమెంట్ వ్యాల్యూకు అడ్డగోలుగా అధికంగా వసూలు చేస్తున్నారని ఈ వసూళ్లదందాను వెంటనే ఆపాలని అన్నారు. 59జీవోపై ప్రతిపక్ష పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపియం పార్టీలు నోరుమెదపట్లేదని దీని వెనుక మర్మం ఎంటని వారు ప్రశ్నించారు. పేదల ప్రభుత్వం అని చెప్పుకునే సిఎం కేసీఆర్ పేద్దల వద్దనే 59జీవో పేరుతో రేక్కాడితేగాని డొక్కాడని పేద ప్రజల రక్తం పిండుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే 59జీవోపై పునరాలోచన చేసి పేదలకు ఉచితంగా హక్కుపత్రాలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనిపక్షంలో దశలవారి ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్, అధికార ప్రతినిధి మాలోతు సురేష్‌నాయక్, పట్టణ అధ్యక్షుడు బోడ దిలీప్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని రెగ్యులర్ చేయాలి

*మహబూబాబాద్, ఆగస్టు28, ప్రభాతవార్త*

జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఎన్‌హెచ్‌ఎం నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న 486మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు డిమాండ్ చేశారు. సోమవారం సంబందిత డిమాండ్‌తో ఈ నెల 31నుండి నిరవదిక సమ్మెకు వెళ్తున్నామని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి అంబరీషకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా ఎన్‌హెచ్‌ఎంలో వివిధ విభాగాల్లో



చాలీచాలనీ వేతనాలతో పనిచేస్తున్నామని, నాణ్యమైన వైద్యాన్ని కార్పోరేట్ సేవలకు దీటుగా ప్రజలకు సేవలు చేయడంలో క్రియాశీల పాత్ర పోషిస్తున్నామన్నారు. కరోనా సమయంలో విపత్కర సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యావత్ వైద్య సిబ్బంది తెలంగాణ రాష్ట్రాన్ని ప్రశంసించే విధంగా సేవలు అందించామని గుర్తుచేశారు. వెంటనే కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని, 510జీవో అమలు చేస్తూ పేస్కేల్ నిర్ణయించాలని, మెడికల్ ఇన్సూరెన్స్, యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా టిఎన్‌జివో జిల్లా నాయకులు వడ్డెబోయిన శ్రీనివాస్ మద్దతు ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు రుక్మొద్దిన్, సౌమిత్, శ్రీనివాస్, రాజకుమార్, యగ్నేశ్వర్, అశోక్, నిలీమ, ఉమాకర్, శేషాద్రి,ఎన్‌హెచ్‌ఎం స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్ అడ్మీషన్‌లను సద్వినియోగం చేసుకోండి

*నేలకొండపల్లి, ఆగస్టు 28 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు చేరగోరు విద్యార్థులకు దోస్త్ స్పెషల్ డ్రైవ్ అడ్మీషన్‌లకు సెప్టెంబర్ 4వ తేదీ చివరి గడువని ఆకళాశాల ఇంచార్జ్ ప్రిన్స్‌పాల్ ఎన్.మాధవరావు సోమవారం తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## గడువులోగా ప్రగతి సాదిస్తాం: జిల్లా కలెక్టర్



*మహబూబాబాద్, ఆగస్టు28, ప్రభాతవార్త*

ప్రభుత్వ గడువులోగా ప్రగతి సాదిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. సోమవారం హైద్రాబాద్ నుండి విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్‌లతో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి సమీక్ష నిర్వహించారు. జిల్లా అటవీశాఖ అధికారి రవికిరణ్‌తో కలసి కలెక్టర్ మాట్లాడుతూ గూడూరు మండలం అప్పరాజుపల్లి అటవీక్షేత్రం, జగన్నాయకులగూడెంలో ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రభుత్వ జీవో59ప్రకారం క్రమబద్దీకరణకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆసరాపెన్షన్‌లు, గొర్రెల పంపిణీ జరుగుతుందని, గృహలక్ష్మి ధరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. కారుణ్య నియామకాలను పూర్తిచేశామని, పంచాయతీ కార్యదర్శులు 248మందిలో 29మంది మాత్రమే వివిధ కారణాలతో మిగిలిపోయారని వారిలో కూడా 14మందికి వేగవంతంగా పూర్తిచేస్తామని, వివిధ కేసులలో ఉన్నవారిని పరిశీలించాల్సి ఉందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జెడ్పిసీఈవో రమాదేవి, డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఆర్డీవోలు అలీవేలు, నర్సింహరావు, ఆయాశాఖల అధికారులు నర్సింహస్వామి, బాలరాజు, శ్రీనివాస్,కిరణ్‌కుమార్,సదానందం,ప్రసన్నరాణి పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా నిరోదించడం మనందరి బాధ్యత



*మరిపెడ, ఆగస్టు28, ప్రభాతవార్త*

మానవ అక్రమ రవాణాను అరికట్టడం మనందరి బాధ్యత అని మరిపెడ సిడిపివో శిరీష అన్నారు. సోమవారం లచ్చతండా రైతువేధికలో మానవ అక్రమ రవాణాపై ఈ నెల 28,29తేదీల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంల మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద నేరమన్నారు. ప్రతిరోజు ఎంతోమంది అమాయక బాలికలు, మహిళలు లైంగిక వేదింపులకు, అక్రమ రవాణాకు గురవుతున్నారన్నారు. మీ ప్రాంతాలలో ఎవరైనా సైబర్ నేరాలకు పాల్పడితే టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి కాల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య, శ్రీకాంత్, శ్రావ్య, సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, రాణి, కవిత, శ్రీలత, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సంక్షేమానికి పెద్దపీట



*మరిపెడ, ఆగస్టు28, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ దళితుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మండలంలోని తానంచెర్ల, గిరిపురం గ్రామాలలో దళితబంధు పథకంపై దళితులకు అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న దళితబంధు పథకాన్ని నిర్వీర్యం చేయకుండా అర్హులందరు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఆర్.సత్యనారాయణరెడ్డి, నాయకులు రాంబాబు, రవీందర్, మాణిక్యం, సర్పంచ్‌లు దిగిచెర్ల శ్వేతాముఖేష్, శ్రీనివాస్, జనార్ధన్, శాస్త్రీ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకు దక్కిన ఉత్తమ సేవా అవార్డు

పెద్దవంగర, ఆగష్టు28, ప్రభాతవార్త



నేషనల్ హ్యూమన్ రైట్ సోషల్ జస్టిస్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తికి ఉత్తమ సేవా అవార్డు వరించింది. సోమవారం రోజున హైదరాబాద్ బాబు జగ్జీవన్‌రామ్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో సమాజంలో ప్రజలకు చేసిన సేవలకు గుర్తింపుగా హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్, అనుమాండ్ల రూప్సీ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ మిట్టకోల వెంకటరమణారావు కెయు మాజీ ప్రొఫెసర్ విజయ్‌బాబుల చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డు అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రామ్మూర్తి మాట్లాడుతూ.. గత కొంతకాలంగా చేసిన సమాజ సేవలో భాగంగా వృద్ధులకు చలికాలంలో దుప్పట్ల పంపిణీ, ఆరోగ్యం విషయంలో ఉచితంగా హెల్త్‌క్యాంపులు నిర్వహించినందుకు గాను అవార్డు రావడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అవార్డు అందించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ట్రెజరర్ నవీన్, తొర్రూరు డివిజన్ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్, మండల అధ్యక్షుడు కొండ్లె ఉమేష్, మహేష్, పరుశరాములు, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## వద్దిరాజు కిషన్‌కు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామర్శ

ఇనుగుర్తి, ఆగష్టు 28, ప్రభాతవార్త



గాయిత్రి గ్రూపు ఆఫ్ చైర్మెన్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర సహోదరుడు వద్దిరాజు కిషన్ ఇటీవల ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకుంటున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ వారి గృహానికి వెళ్ళి ఆరోగ్య బాగోగులు తెలుసుకుంటు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట సర్పంచ్ దార్ల రాంమూర్తి, సత్యనారాయణ రావు, దీకొండ వెంకన్న, నీలం దుర్గేష్, నాజర్,మహేందర్ రెడ్డి,వీరు నాయక్, పింగిళి శ్రీనివాస్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదవుల సంక్షేమానికి మంత్రి కృషి

పెద్దవంగర, ఆగష్టు28, ప్రభాతవార్త

యాదవుల సంక్షేమానికి రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఎంతో కృషిచేస్తున్నారని ఈదురు ఐలయ్య అన్నారు. సోమవారం మండలంలోని చిట్యాల గ్రామంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో 12మంది లబ్ధిదారులకు 252గొర్రెలను సర్పంచ్ రావుల శ్రీనివాస్‌రెడ్డితో కలిసి రెండవ విడత గొర్రెలను పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదవులు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్నిగ్రామాల యాదవుల సంక్షేమానిక కమ్యూనిటిహాల్‌లు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యాదవసంఘం కార్యదర్శి వల్లపు వేణు, బిసిసెల్ ఉపాధ్యక్షుడు ఆవుల సోమన్న, వార్డు సభ్యులు ఆవుల వసంతకొమురెల్లి, ఆవుల సత్యనారాయణ, మల్లేష్, పరమేష్, జూనియర్ పంచాయతీ కార్యదర్శి రాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



## కంజుమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా వింజమూరి

తొర్రూరు, ఆగష్టు 28, ప్రభాతవార్త



వినియోగదారుల సమాచార కేంద్రం (కంజుమర్ ఫోరం) రాష్ట్ర కార్యదర్శిగా తొర్రూరు డివిజన్ కేంద్రానికి చెందిన,ప్రస్తుతం మహాబాద్ జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం (కంజుమర్ ఫోరం) ఇంచార్జీగా వ్యవహరిస్తున్న వింజమూరి సుధాకర్‌ను నియమించినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఇటీవల హైదరబాద్‌లో తెలంగాణలోని అయా జిల్లాలకు చెందిన వినియోగదారుల సమాచార కేంద్రం (కంజుమర్ ఫోరం) ఇంచార్జీలతో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా వినియోగదారుల సేవా లోపాలు, వస్తువుల కొనుగోళ్ళలో తలెత్తె సమస్యలను వినియోగదారుల సమాచార కేంద్రం (కంజుమర్ ఫోరం) ద్వార పరిష్కరించుకోవచ్చునన్నారు.

## పాదయాత్రతో పొంగిలేటి వద్దకు అభిమానులు

ఇనుగుర్తి, ఆగష్టు 28, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీకి చెందిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలుసుకోవడానికి మండల కేంద్రానికి చెందిన శ్రీనన్న వీరాభిమాని గుజ్జునూరి వినోద్ ఆధ్వర్యంలో ఖమ్మం వరకు పాదయాత్రతో వెళ్తున్నట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో గందు అజయ్, తమ్మడపెల్లి రాకేష్, ఇస్సంపెల్లి సంపత్, నకిరకంటి బాబు,ఇస్సంపెల్లి గణేష్,దేవులపెల్లి ప్రవీణ్‌లు బయల్దేరిన వారిలో ఉన్నారు.గతంలో ఇదే బృందం పాదయాత్రగా వెళ్ళి రేవంత్‌రెడ్డిని కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ విజయానికి కలసికట్టుగా పనిచేయాలి

తొర్రూరు రూరల్, ఆగష్టు28, ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ విజయం కోసం అందరు కలసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. సోమవారం తన స్వగృహంలో మండలంలోని పొలెపల్లి, ఫతేపురం గ్రామ ముఖ్య నాయకులతో మట్లాడుతూ.. గతంలో ఈ ప్రాంతానికి ముక్కుమొహం తెలియని వారు వస్తున్నారని అలాంటివారి పని పట్టాలన్నారు. ఎంతోకాలంగా తాను నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్, బిజెపి వైఖరులు ప్రజలకు వ్యతిరేకంగా ఉన్నాయని అలాంటి వారు గ్రామాలకు వస్తే తరిమికొట్టాలని అన్నారు. ఇంటి పార్టీ బిఆర్ఎస్‌కు ఉన్న కట్టుబాటు మరేపార్టీకి లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో తనకు అండగా ఉండి పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం: మాజీ ఎమ్మెల్యే దొంతి

నల్లబెల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త



ఇటు దేశంలో అటు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తేనే ప్రతి ఇంటా సౌభాగ్యం లభిస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే ఎపిసిసి సభ్యుడు దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని లెంకాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ 20 కుటుంబాలు మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి అధ్యక్షతన దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. వీరికి కండువా కప్పి దొంతి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతతత్వ పాలన కొనసాగుతుండగా రాష్ట్రంలో అరాచకపు కుటుంబ పాలన కొనసాగుతుందని దీంతో ప్రజలు విసిగెత్తి చీదరించుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇది గమనించిన ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే తమ కష్టాలు తీరుతాయని, ఉపాధి కల్పన కలుగుతుందని భావించి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకోవడం తన బాధ్యతన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ఇస్తారి శేఖర్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, ఎస్టీసెల్ మండల అధ్యక్షుడు భూక్య బావ్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మామిండ్ల పోశాలు, ఉపాధ్యక్షులు కీసరి రవి, కుమారస్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పురస్కార గ్రహీతకు ఘన సన్మానం



నల్లబెల్లి, ఆగష్టు 28, ప్రభాతవార్త

మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన రచయిత, గాయకుడు దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్యకు ఇటీవల జీవన సాఫల్య పురస్కారం అందుకోవడంతో మండలంలోని సాంబయ్యకు వివిధ సంఘాలు ప్రజాప్రతినిధులు, నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ నగరంలో మానస సాహిత్య సంస్కృతిక ఆధ్వర్యంలో ఎంపిక చేసిన వ్యక్తులలో తెలంగాణ నుండి ముగ్గురు వ్యక్తులు ఉండగా అందులో బట్టు సాంబయ్యకు అవకాశం లభించడం ఆనందకరమని ఇలాంటి మరెన్నో పురస్కారాలు అందుకోవాలని బట్టు సాంబయ్యను అభినందించారు. అనంతరం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, మాజీ ఎంపిపి బానోతు సారంగపాణి, రంగాపురం సర్పంచ్ చీకటి ప్రకాష్, సట్ల శ్రీనివాస్‌గౌడ్, అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్, బిక్షపతి, సారయ్య, ఆకుల సాంబరావు, కోర్నెల్, చక్రపాణి, లింగయ్య, దిలీప్, నన్నెసాహెబ్ అనిల్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో కార్డన్ సెర్చ్



గంగారం, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండలంలోని జంగాలపల్లి గ్రామంలో సోమవారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. బెల్టు షాపులు, గుడుంబా స్థావరాల్లో సోదాలు చేపట్టారు. కార్డెన్ సెర్చ్ అనంతరం గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో గూడూరు సిఐ ఫణిధర్ మాట్లాడుతూ గ్రామాల్లో చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అవసరమైతే సదరు వ్యక్తులపై రౌడీషీట్ తెరుస్తామన్నారు. యువత అన్ని రంగాల్లో రాణించాలని, మంచి వాళ్లకు పోలీసుల సహకారం ఎప్పటికి ఉంటుందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న క్రమంలో గ్రామాల్లో ఘర్షణ వాతావరణానికి తావివ్వవద్దన్నారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులను ఎట్టి పరిస్థితిల్లో ఉపేక్షించేది లేదన్నారు. ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెదలాలన్నారు. కార్డెన్ సెర్చ్‌లో భాగంగా గ్రామంలోని మద్యం బెల్టుషాపుల్లో మద్యం, బీరు బాటిళ్ల స్వాధీనం చేసుకోగా గుడుంబా స్థావరాల్లో గుడుంబా కాచేందుకు సిద్ధంగా ఉంచిన 120 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోవడం జరిగిందని, సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని గంగారం ఎస్ఐ దిలీప్ తెలిపారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో గూడూరు ఎస్ఐ రాణాప్రతాప్, ఆర్ఎస్ఐ శేఖర్, మూడు పోలీస్‌స్టేషన్ల సిబ్బంది పాల్గొన్నారు.

# వికలాంగుల చట్టాన్ని అమలు చేయాలి

కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త

వికలాంగులకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పిస్తున్న ప్రభుత్వం 2016 వికలాంగుల చట్టాన్ని కూడా అమలు చేయాలని, దాని వల్ల విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో వికలాంగులు ముందుండి చట్ట సభల్లో ప్రాతినిధ్యం పొందే అవకాశాన్ని పొందుతారని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొలెపాక శంకర్ అన్నారు. విహెచ్‌పిఎస్ 16వ వార్షికోత్సవం సందర్భంగా కేసముద్రంలో సోమవారం ఆయన ఆ సంఘ జెండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



ఉద్యోగ ఉపాధి రంగాల్లో కూడా వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. వికలాంగుల విద్య కొరకు అయే ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, వికలాంగుల బంధు ప్రకటించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వికలాంగులను ఆర్థికంగా ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని సంక్షేమ పథకాలను వికలాంగులకు వర్తింపజేయాలన్నారు. స్థానిక సంస్థలలో కోఆప్షన్ సభ్యులుగా వికలాంగులను కూడా నియమించాలని విజ్ఞప్తి చేసారు. వికలాంగుల సంక్షేమం కొరకు పోరాటాలు చేస్తున్న విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఈ డిమాండ్ల పరిష్కారం కొరకు కూడా ఉద్యమించేందుకు సిద్ధంగా ఉందని అన్నారు. సంఘటితంగా పోరాడి హక్కులు సాధించుకుందామని అన్నారు. విహెచ్‌పిఎస్ నాయకులు వెంకన్న, రాంపల్లి అంజయ్య, జాఫర్, జాటోత్ వీరన్న, స్వరూప, చంద్రు, రవి పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే కేసిఆర్ ధ్యేయం



కేసముద్రం, ఆగస్టు 28, ప్రభాతవార్త

రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారని మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. కేసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం ఏదో రకంగా లబ్ది పొందిందన్నారు. సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరు ఇకముందు కూడా లబ్దిపొందుతారన్నారు. ఈ సందర్భంగా కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేయడంతో పాటు సిఎంఆర్ఎఫ్ ఆర్థికసహాయ చెక్కులను కూడా లబ్దిదారులకు అందజేసారు. యాదవులకు గొర్రెల యూనిట్లు, ఇళ్ల స్థలాలకు పట్టాలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నజీర్‌అహ్మద్‌తో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు, మండల పరిషత్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## పొనుగోడు స్కూల్లో హోమియో వైద్య శిబిరం

గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

మండలంలోని పొనుగోడు ఉన్నత పాఠశాలలో సోమవారం గూడూరు హోమియో డిస్పెన్సరీ వారి ఆధ్వర్యంలో వర్షాకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి రజిత ఆయుష్ సాంప్రదాయ వైద్య విధానాలు, వాటి ఉపయోగాల గురించి విద్యార్థులకు వివరించారు. సీజనల్ వ్యాధుల నివారణకు హోమియో మందుల వల్ల కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈమేరకు పాఠశాలకు చెందిన 350 మంది విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ చేసారు.

## ఆదివాసీ చట్టాలను కాపాడాలి

గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

ఏజెన్సీ చట్టాలను ఆయా ప్రాంతాల్లో పని చేసే అధికారులు, ప్రజాప్రతినిధులు కాపాడాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ధనసరి రాజేష్ విజ్ఞప్తి చేసారు. గూడూరులో సోమవారం జరిగిన ఎఎస్‌పి జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీలో ఉన్న ఆదివాసీలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించే జిఓనం.03ని రద్దు పరచకుండా పునరుద్దరించాలన్నారు. షెడ్యూలు-5 పరిధిలోని ఏజెన్సీ గ్రామాల ఆదివాసీల హక్కులకు భంగం కలగకుండా ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో పలువురు ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధచూపాలి

కేసముద్రం రూరల్, ఆగస్టు28, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధచూపాలని సిపిఎం మండల నాయకుడు గొడిశాల వెంకన్న కోరారు. సోమవారం మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలోని అంబేద్కర్ నగర్‌లో దోమల నివారణకై పిచ్చిమొక్కలు తొలగించడానికి మందును పిచ్చికారి చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్‌గున్య తదితరాలు ప్రబలుతున్నాయని వాటి బారిన పడకుండా మందు పిచికారి చేయడం జరిగిందన్నారు. ప్రజలు శుభ్రత పాటిస్తూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలు ఎప్పటికప్పుడు చేతులను శుభ్రం చేసుకోవాలని, వేడిచేసి చల్లార్చిన నీటిని తీసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలల్లో హెల్త్‌క్యాంపు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం దోమలు ప్రబలకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ నాయకులు మొగ్గ వెంకన్న, జ్యోతి, నర్సమ్మ, మురళి, సుగుణమ్మ, భద్రమ్మ, నాగమణి పాల్గొన్నారు.






## హైస్కూల్‌లో సమస్యలు పరిష్కరించాలి



గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

గూడూరులోని బాలుర ఉన్నత పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ప్రధానగేటు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మధు మాట్లాడుతూ పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించాలని, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. మంచినీటి సౌకర్యం కూడా కల్పించాలని, పాఠశాల ప్రాంగణంలో ఆటస్థలం ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించాలని కోరారు. మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ మెనూ ప్రకారం అందించాలని, వర్కర్ల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు పిడిఎస్‌యు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ పోస్టులు గిరిజనులకే ఇవ్వాలి

గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

ప్రభుత్వం త్వరలో డిఎస్‌సి ద్వారా చేపట్టనున్న ఉపాధ్యాయుల నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత పోస్టులను గిరిజన నిరుద్యోగులతోనే భర్తీ చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పెనుక ప్రభాకర్ డిమాండ్ చేసారు. ఏజెన్సీ ప్రాంత పోస్టులను కూడా మైదాన ప్రాంత పోస్టుల్లో కలిపి నియామకాల మొత్తాన్ని మైదాన ప్రాంతంగా ప్రకటించడం సరైంది కాదన్నారు. ప్రభుత్వ జిఓనం.3కు సంబంధించి గిరిజనులకు 50 శాతం రిజర్వేషన్ మించరాదని సుప్రీం కోర్టు ఆదేశించింది తప్ప జిఓను ఇంకా కొట్టివేయలేదని అన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం రివ్యూ పిటీషన్ కూడా దాఖలు చేసిందన్నారు. ఈ క్రమంలో రాబోయే డిఎస్సీ నోటిఫికేషన్‌లో ఏజెన్సీ పోస్టులను గిరిజన అభ్యర్థులతోనే భర్తీ చేయాలని ప్రభాకర్ విజ్ఞప్తి చేసారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

గూడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షుడు సంక భద్రినారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గూడూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో సోమవారం నిర్వహించిన సంఘ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. సిపిఎస్ విధానంలో రెండు లక్షల ఉద్యోగుల పట్ల శాపంగా పరిణమించిందన్నారు. సిపిఎస్ విధానాన్ని ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసాయని, తెలంగాణ ప్రభుత్వం కూడా సిపిఎస్‌ను రద్దు చేసి ఉపాధ్యాయ, ఉద్యోగులకు మేలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల ప్రక్రియ కూడా చేపట్టాలని, పిఆర్‌సి ప్రకటించి ఐఆర్ అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశాల్లో మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన సంపదను పేదలకు పంచాలన్నదే కేసిఆర్ లక్ష్యం

## జిల్లాలో 9 మండాలల్లో 415 మందికి కొత్త పెన్షన్

## స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్



**ములుగు, ఆగస్టు 28, ప్రభాతవార్త :** పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడ లేని విధంగా పింఛన్‌లు అమలు చేస్తున్న రాష్ట్రం తెలంగాణ ఒక్కటేనని స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, జిల్లా కలెక్టరేట్, గిరిజన భవనంలో ఏర్పాటు చేసిన జిల్లాలోని వికలాంగులకు ఆసరా పింఛన్‌లు పెంపు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ రాష్ట్రం ఆవిరా ్భవం అనంతరం ప్రజల సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. అన్ని అవయవాలు పనిచేసినప్పటికీ వక్రబుద్ధితో ఉన్నవారే నిజమైన దివ్యాంగులని, ఎటువంటి కల్మషం లేకపోయిన విధివశాత్తు అంగవైకల్యంతో పుట్టిన వారే దైవ సమానులని తెలిపారు. వికలాంగులకు సిఎం కేసిఆర రూ. 4016 లు అందిస్తున్నారని, జిల్లాలో మొత్తం 39893 మందికి పెన్షన్‌లు అందిస్తుండగా అందులో 4115 మంది వికలాంగులు ఉన్నారని, వారికి మొత్తం రూ. 1 కోటి 65 లక్షల 25 వేలు పెన్షన్ రూపంలో అందిస్తున ్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రజల అవసరాలకు తగిన విధంగా ఉన్నాయని మంత్రి అన్నారు. దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మీ పథకం ద్వారా మూడు లక్షల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు. జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మాటా ్లడుతూ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళల సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని వివరించారు. స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మంత్రి సత్యవతి రాథోడ్ 26 మంది లబ్దిదారులకు మైనార్టీ బంధు రూ. 26 లక్షల చెక్కులను, 48 మందికి కుట్టు మిషన్‌లు పంపిణీ చేశారు. 11 మంది జూనియర్ అసిస్టెంట్లకు కారుణ్య నియామకాలు ఉత్తర్వులను అందజేశారు. వికలాంగులకు ఆర్థిక పునరావాస పథకం కింద రుణాలు 14 మందికి పీడబ్ల్యూడి సభ్యులకు 9.50 లక్షలను అందించారు. ఈ కార్య క్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీఓ అంకిత్, ఓఎస్‌డి అశోక్ కుమార్, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవింద్ నాయక్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, డిఆర్‌డిఓ నాగ పద్మజ, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్‌తో పాటు పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక రంగం వైపు మొగ్గుచూపాలి

## చంద్రయాన్3లో పాల్గొన్న గార్లబిడ్డ ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త గంజి వెంకటనారాయణ



**గార్ల, ఆగష్టు28 ప్రభాతవార్త:** కృషి పట్టుదలతో చదువుతు ఉన్నత విద్యలో శాస్త్రసాంకేతిక రంగం వైపు మొగ్గుచూపి భవిష్యత్‌లో గొప్ప శాస్త్రవేత్తలుగా శాస్త్రసాంకేతిక రంగంలో ప్రపంచస్థాయిలో మనదేశాన్ని అగ్రస్థాయిలో నిలబెట్టుటకు ప్రతిఒక్కరు లక్ష్యంగా ఎదగాలని గార్ల ముద్దుబిడ్డ ఇస్రో సీనియర్ శాస్త్రవేత్త గంజి వెంకట నారాయణ విద్యార్థులకు సూచించారు. చంద్రయాన్3 చంద్రమండలంలో అనుకున్న లక్ష్యంను విజయవంతంగా పూర్తిచేసి విజయం సాధించినందుకు అందులో గార్లవాసి తన వంతుగా కృషి చేసినందుకు గర్వపడుతు సోమవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు అద్యక్షతన సన్మాన కార్యక్రమంఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గార్లవాసి శాస్త్రవేత్త గంజి వెంకటనారాయణను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందలు తెలిపారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త గంజి వెంకటనారాయణ మాట్లాడుతు స్థానిక జిల్లా పరిషత్ దేవాలయం లాంటి పాఠశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి ఇస్రోశాస్త్రవేత్తగా అయినందుకు ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈపాఠశాల మాకు ఉన్నత శిఖరాల ఎదుగుదలకు మంచి పునాదులు వేశాయని విద్యార్థులు మీరుకూడ మంచిలక్ష్యంగా పట్టుదలతో చదవాలని, బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని కోరారు. చంద్రయాన్3 విజయవంతానికి కష్టపడిన, రాకెట్ 38రోజుల కృషి ప్రయాణాన్ని విద్యార్థులకు చక్కగా వివరించి శాస్త్రసాంకేతిక రంగంపై అవగాహన కల్పించారు. ఒకశాస్త్రవేత్తగా ఎదిగితే దేశం, సమాజంలో ఎంతో గౌరవం లభిస్తుందని, నాలాగానే మీరు శాస్త్రవేత్తలుగా అయి చంద్రమండంల మీదికి వెళ్ళాలని దీవించారు. ఈకార్యక్రమంలో గంజి ఈశ్వరలింగం, ఎడ్ల అప్పయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు గుడి రాంప్రసాద్, ప్రదానోపాధ్యాయులు శీలంశెట్టి వెంకటేశ్వర్లు, పాఠశాల చైర్మన్ కోలకుమార్‌గౌడ్, భౌతికశాస్త్రం ఉపాధ్యాయులు చింతనిప్పు రమేష్, రమణ, రాము, పద్మావతి, కవిత, సరోజిని, ఫయాజ్, విద్యార్థులు, తదితరులున్నారు.

# ప్రణాళికాబద్దంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** ప్రణాళికా బద్దంగా ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలు, లక్ష్యాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో సమావేశంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు రోహిత్‌సింగ్, సుహాసినిలతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులతో సమీక్షిస్తూ స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవ వేడుకల ముగింపు సందర్భంగా సెప్టెంబరు 1న హైదరాబాద్‌లో స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల ముగింపు కార్యక్రమానికి జిల్లా నుంచి హాజరయ్యే విధంగా అవసరమైన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సూచించారు.

వృద్ధాప్య, ఆసరా పెన్షన్ దారులు మరణించినా పక్షంలో వారి భాగస్వామికి పెన్షన్ బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, క్షేత్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న ఆసరా పెంచన్ దరఖాస్తులను మూడురోజులలో మంజూరు చేయాలని కలెక్టర్ తెలిపారు. గొర్రెల యూనిట్ల పంపిణీ చేశామని, భవిష్యత్‌లో ఇదే రీతిలో త్వరితగతిన యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బీసీ కులవృత్తుల కింద లక్ష ఆర్థికసాయం మొదటి దశలో మంజూరైన చెక్కుల పంపిణీ పూర్తయినందున రెండవ దశ అమలుకు చర్యలు తీసుకోవాలని, రెండవ విడతలో ఆన్‌లైన్‌లో మాత్రమే మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గృహలక్ష్మీ పథకం కింద జిల్లాలో మొదటి దశ దరఖాస్తుల పరిశీలన పూర్తయ్యిందని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం లబ్ధిదారులను గురించి మంజూరు చేయాలని, గృహలక్ష్మీ లబ్ధిదారుల ఎంపిక ఆమోదం, ఆన్‌లైన్ యాప్‌లో వివరాల నమోదు ప్రక్రియ వారం రోజులలో పూర్తి చేయాలని, అనంతరం ఇండ్ల నిర్మాణ పనులు మొదలు కాగానే మొదటి విడత లక్ష రూపాయల నిధులు విడుదల చయడం జరుగుతుందని, ఇందుకోసం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. సమావేశంలో జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీఏ పీడీ జి.రాంరెడ్డి, డీపీవో రంగాచారి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పశుసంవక్ష సంవర్ధక శాఖ అధికారి డా.మనోహర్, ఎస్టీ కార్పోరేషన్ ఈడీ కోర్నెలియస్,హౌసింగ్ ఈఈ దామోదర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మేనరికపు వివాహాల వల్ల అంగవైకల్యం వస్తుంది

## – ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య

**స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మేనరిక, బ్యాలవివాహాల వల్ల అంగవైకల్యం వస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. సోమవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని బాలికల హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం దివ్యాంగులైన వారికి రూ.4016పెన్షన్ ఇస్తుందని, 18సంవత్సరాల లోపు పిల్లలకు భవిత సెంటర్‌లో ఉచిత ఉపకరణలు ఇచ్చి ఆదుకోవడం జరుగుతుందన్నారు. తాను ఎమ్మెల్యేగా సేవచేస్తూ తరుచుగా పిల్లలకు వైద్యం సహకారాలు అందిస్తున్నారన్నారు. ఆర్థిక స్థోమత లేనివారిలో వికలాంగులుగా ఎక్కువగా ఉంటారని పేర్కొన్నారు. ఫిజియోథెరపీ చేయిస్తే వికలాంగత్వం రాదని, అంగవైకల్యం ఉండి మాటలు రాని వారిని రోజు మాట్లాడించడం వల్ల మాటలు వస్తాయని తెలిపారు. మూడు సంవత్సరాలు దాటిన పాపనుంచి వంద సంవత్సరాల వృద్ధులకు పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. భవిత సెంటర్‌లో ఉచితం పుస్తకాలు, కొన్ని పుట్టకతో, మేనరికపు, బాల్యవివాహాల వల్ల అంగవైకల్యం వస్తుంది. కళ్యాణలక్ష్మీ, 18సం.లు దాటి వివాహం చేసుకున్న వారికి మాత్రమే వస్తుందన్నారు. అంగవైకల్యం కలిగిన పిల్లల ఆలనా పాలనా చూస్తున్న తల్లులకు వందనాలు తెలిపారు. అనంతరం ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ సుదర్శన్, సర్పంచ్ సురేష్‌కుమార్, ఎంపీటీసీ గుర్రం రాజు, ఎంసీ చైర్మన్ బోసు సాంబశివరాజు, నోడల్ ఆఫీసర్ అజామోహినుద్దీన్, ఐఈఆర్‌పీలు ప్రవీణ్‌కుమార్, రామ తులసి, మల్లికార్జున్, రోహిణి, నాగరాజు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.



# నిలువెల్లా నిర్లక్ష్యం ...

## కేజీబీవీ నిర్మాణాల్లో అలసత్వం ..

## కాంట్రాక్టర్‌ల ఇష్టారాజ్యం .. అధికారుల నిర్లక్ష్యం

## బాలికల అవస్థలపై ప్రజాప్రతినిదుల మౌనం

**కన్నాయిగూడెం, ప్రభాతవార్త :** మండలంలో ముప్పనపల్లి గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నిర్మాణం అధికారుల నిర్లక్ష్యపు నీడలో నత్తనడకన కొనసాగుతుంది. కాంట్రాక్టర్‌కు అధికారుల అండా దండలే నిర్మానం పనులు ఆలస్యం అవ్వడానికి కారణమని మండలంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. కేజీబీవీ పాఠశాలకు భవనం లేకపోవడం వలన విద్యార్థ్ధులు అనేక రకాల సమస్యలలో ఇబ్బంది పడుతున్న సమయంలో గమనించిన జిల్లా యంత్రాంగం అత్యవసరంగా ఆగమేఘాలతో పాఠశాల భవనం నిర్మాణం కొరకు భూమిని కేటాయించి సుమారు రూ.3కోట్లతో నిర్మించాలని తలపెట్టారు. కానీ నిర్మాణం మొదలైంది గాని పూర్తి కావడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుందని మండలంలోని ప్రజలు విద్యార్థులు మండిపడుతున్నారు. కేజీబీవీ భవన నిర్మాణం మొదలు పెట్టిన నుండి సంవత్సరంలోపు నిర్మించాల్సిన గుత్తేదారు అండదండలతో గడువు పెంచుకుంటూ ఆలస్యం చేయడంలో ఆంతర్యం ఏమిటని మండల ప్రజలు దుయ్యబడుతున్నారు. అలాగే ఒకే గుత్తేదారికి మండలంలో పలు రకాల భవన నిర్మాణ పనులు అప్పగించడం వలన నాణ్యత లోపంతో పాటు ఆలస్యం అవ్వడానికి కారణం అని మండలంలో ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇలాంటి గుత్తేదారులను ప్రభుత్వం గుర్తించి వెంటనే బ్లాక్ లిస్టులో పెట్టి గుత్తేదారుల పనులను రద్దు చేయాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే కేజీబీవీ నిర్మాణ పనులు మందకోడిగా సాగడానికి గల కారణాలపై అధికారులను సంప్రదించగా సరిగ్గా స్పందించకపోవడం కొసమెరుపు, ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి అత్యవసరంగా కన్నాయిగూడెం కేజీబీవీ నిర్మాణ పనులు తక్షణమే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

